★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 7 సంచిక : 1&2 ఎడిటర్ : వై.కనకరాజు 2012 ఆగస్టు 16-31 &సెప్టెంబర్ 1-15 పేజీలు : 20 ₹ : 10

• రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖించుము.

• వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును • ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

జ్యోతిష్యం మూఢనమ్మకం


- టివి 9



దేవుడు మనసును ప్రేరేపిస్తాడు... ఆలోచన కలిగిస్తాడు... అందుకు సిద్ధపరుస్తాడు.

- బ్రదర్ కె.రత్నకుమార్
చిలకలూరిపేట, గుంటూరు.

...ప్రతివారు జీరోగానే పుడతారు. జీవితం హీరో అయ్యే అవకాశమిస్తుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



- షాయాజీ షిండే (ఊసరవెల్లి సినిమాలో)




★ ఇశ్రాయేలు విమోచకుడును 'పరిశుద్ధ దేవుడు'నగు యెహోవా.

'దేవుడు' అన్న పదమే నేడనేక చోట్ల వివాదాస్పదంగా కన్పడుతోంది. కులానికో దేవుడు. మతానికో దేవుడు. సమ్మతిస్తే మంచి సాక్ష్యంలేనోళ్లను సహితం దేవుళ్లుగా నిరూపించుటకు వెనుకాడని వారెందరో కన్పడుతుంటారు. ఇంకా తరచి తరచి పరీక్షిస్తే వీధికో దేవుడు, దేవత అంటూ మరెందరో కన్పడతారు.

8లో

'క్రైస్తవనాడు'ను
7వ, సంవత్సరంలో ప్రవేశింపజేసిన
'దేవునికి స్తోత్రము'

## 2014 వరకు ఢోకా లేదు!




రాష్ట్రంలో వైఎస్ఆర్ మరణ... తర్వాత నెలకొన్న అనేక గందరగో... పరిస్థితుల నుంచి విజయపథం వైపు... కాంగ్రెస్ పాలన సాగుతుం... దంటున్నారు రాజకీయ విశ్లేషకులు... ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి... నియమించబడినప్పటి పరిస్థితి కంటే... ఇప్పటి పరిస్థితి ఎంతో మెరుగుపడిందంటున్నారు. దివంగత నేత వైఎస్ ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలను ఓ క్రమంలో పెట్టుటలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కృతకృత్యు లయ్యారని ఆయా పథకాలను, వాటి అమలు తీరుతెన్నులను బేరీజు వేసి చూస్తే ఇట్టే తెలిసిపోతుందంటున్నారు. అందుకు నిదర్శనంగానే 2014 వరకు ముఖ్యమంత్రిగా ఆయనే ఉంటారన్న భరోసా అధిష్టానం ఇచ్చిందని పార్టీలో అత్యధికులు చెప్పుకుంటున్నారు. అందువల్ల ఆయన స్థానానికి ఎటువంటి ఢోకా లేనట్లే అని వారు భావిస్తున్నారు.



## రూటు మార్చిన చంద్రబాబు!

ఈ మధ్య కాలంలో చంద్రబాబు నిర్ణయాలు క్యాడర్‌లోను, కార్యకర్తల్లోను ఆశ్చర్యాన్ని కల్గించేట్లు ఉన్నాయంటున్నారు విశ్లేషకులు. అయితే ఆ నిర్ణయాలు కొందరికి ఖేదంగాను మరికొందరికి మోదంగాను మారేందుకు అవకాశ ముందంటున్నారు. అందువల్ల రాబోవు రోజుల్లో పార్టీలో అనేక మార్పులు చోటుచేసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నారు.

దివంగత నేత
డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గార్కి
నివాళి!
- క్రీస్తు సేవకులు




## విజయమ్మ చేతిలో బైబిలు!



తమ పార్టీ తరపున జరుపుతున్న 'దీక్షల్లో' శ్రీమతి విజయమ్మ చేతిలో బైబిలు కనబడుటను బట్టి రాష్ట్ర వ్యాప్తంగానున్న అనేక మంది క్రైస్తవుల్లో సంతోషం కనబడుతోంది. దేవునిపై వారికి నమ్మకం మరింత పెరిగి బలంగా సేవ జరగాలని ప్రార్థిస్తున్నవారు ఎక్కువౌతున్నారు. అలాగే భవిష్యత్తులో వారి యెడల దేవుడు మరిన్ని ఆశ్చర్యకర కార్యాలు జరిగించాలని దేవుని వేడుతున్నారు. దేవుడేం చేయబోతున్నారో వేచి చూడాల్సిందే.

సంచలనాత్మక విషయాలు... లోపలి పేజీల్లో







## కుటుంబం యావత్తూ సేవలో..!

'యావత్తు కుటుంబం' సేవలో ఉంటూ వాడబడడమే ఓ గొప్ప ఆశీర్వాదం!అట్టి కుటుంబాలకు 'ఘనత' కలుగజేయువారు దేవుడే. అలాంటి కుటుంబాల్లో పేరెన్నికగన్నదే సహో.డా. డిజియస్ దినకరన్ కుటుంబమంటారు. 'డిజియస్ దినకరన్ దంపతులు మొదలుపెట్టిన సేవ ఆయన కుమారుడైన డా. పాల్‌దినకరన్ దంపతుల్లోను పారుతోంది. ఆ ప్రవాహం మూడోతరమైన వీరి పిల్లల్లోనూ పారుట ఎందరో సేవకులకు మాదిరి. కుటుంబాలతో తన సేవ చేయువారిని ప్రభువు ఘనపర్చక మానరు. కాబట్టే దంపతులు 'కలసి' చేసే ప్రతీ సేవా వర్ధిల్లుట చూడగలుగుతున్నాం. అట్టి దంపతులు సహో. డిజియస్ దినకరన్ కుటుంబంలో రెండు తరాల్ని చూచాం. ఇప్పుడు మూడో తరమూ అదే ఒరవడిలో ప్రయాణిస్తుందన్న నమ్మకముంది. 'తండ్రి ఏమి చేయుట చూచునో కుమారుడు అదే చేయునన్న' బైబిల్ మాటకు ఓ ప్రత్యేక్షసాక్ష్యమే సహో. డిజియస్ కుటుంబము. ఇది వారి జీవితాల్లో కడవరకూ సాగాలని ఆశిద్దాం... దేవుడప్పగించిన సేవకొరకు ప్రార్థిద్దాం. – అభిమానులు

మొదటి తరం : డా॥ డి.జి.యస్. దినకరన్ & డా॥ స్టెల్లా దినకరన్
రెండవ తరం : డా॥ పాల్ దినకరన్ & ఇవాంజెలిన్ పాల్ దినకరన్
మూడవ తరం : శ్యామ్, షారోన్ మరియు స్వీటి




బిషప్ డా. ఎం.ఎ.పాల్ చైర్మన్
బ్రదర్ ఎం.ప్రీతమ్ లూక్ కో - చైర్మన్
రెవ. డా. కె. సుధీర్ కుమార్ జనరల్ సెక్రటరీ
బ్రదర్ కె. పాల్ రమణారావు జనరల్ కన్వీనర్
బ్రదర్ సి.హెచ్. సైమన్ మనోహర్ ట్రెజరర్

లోకోక్తులు : పిల్లల్లో ఏదైనా మార్పుతీసుకురావాలంటే అది పెద్దలను కూడా మార్చగలదా లేదా అని పరిశీలించుకోవాలి - కార్ల్ జంగ్
క్రమశిక్షణ సరిగా ఉంటే ఇంకొకరి రక్షణ అవసరం లేదు -సత్యసాయి

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




Rev. K. Sudhakar Rajaratnam, Parish Pastor    Rev.Dr. B. Abraham Lincoln, Pastor

గత ఐదేండ్లగా తమ అనుభవ జ్ఞానముతో ప్యారిష్ పాస్టర్‌గా **రెవ. కె. సుధాకర్ రాజరత్నం** గారు మరియు పాస్టర్‌గా **రెవ. డా. బి. అబ్రహామ్ లింకన్** గారు సంఘానికి అపార సేవలందించారు. అందుకు సంతోషిస్తూ దేవుని స్తుతిస్తూ హృదయపూర్వకంగా వీడ్కోలు చెబుతున్నాం.

*- ట్రినిటి లూథరన్ సంఘ పెద్దలు, విశ్వాసులు.*

## 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు.. ఆశీస్సులు




# ట్రినిటీ లూథరన్ చర్చ్

విశాఖపట్నం ఫోన్ : 0891- 2569089




7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు ఆశీస్సులు, అభినందనలు

'సంఘమిత్ర' **ఆర్.ఎస్. జాన్**

సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్

విజయనగరం



7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాభినందనలు



# DEVI

## Maternity & Nursing Home

Doulathabad, Hathnoora (Mdl) &
Sangareddy, Medak Dist.

**Dr. V.A. Kiran Kumar**
B.Sc., D.H.M.S., M.D.



★ దేవుని కృపాసువార్తనుగూర్చి సాక్ష్యమిచ్చుట యందు నా పరుగును, నేను ప్రభువైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నాకెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు.

పై వాక్యానికి సంపూర్ణ న్యాయం చేకూర్చుటకు నిరంతరం శ్రమిస్తూ బైబిల్లో గల అనేక మర్మగర్భ విషయాలను ఆలవోకగా వివరిస్తున్న 'క్రైస్తవనాడు' పేపరుకు ఆశీర్వాదాలు. ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కుటుంబానికి అభినందనలు. - పాఠకులు.



ఎడిటర్ : బ్రదర్ వై.కనకరాజు,మంగమ్మ దంపతులు. అల్లుడు : బ్రదర్ ఎ.ప్రేమ్‌కుమార్, శివలక్ష్మి దంపతులు మరియు వారి కుమారులు : స్వర్ణరాజ్‌పాల్, ప్రభురాజ్‌పాల్. ఎడిటర్ కుమారులు : బ్రదర్ వై.ఎల్.రవిరాజు, బ్రదర్ వై.ధనరాజు


Greetings, congratulations and blessings for completing 6th successful years in media. On behalf of Manna Ministries Vizag, I once again congratulate 'Christavanaadu' and pray that His abundant blessings flowing the lives of people who fun this paper. I wish many more years of success to Christavanaadu.



Rev. P. Peter
Vice President,
Manna Ministries.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక :1&2 2012 ఆగస్టు 16-31 & సెప్టెంబర్ 1-15



# ప్రచురము చేయుటే మా 'పని'

**★ జనములలో ఆయన క్రియలను 'ప్రచురము' చేయుడి.**

పైన మీరు చదివిన దేవునిమాటే మాకు శిరోధార్యమైంది. మమ్మల్ని నడుపుతుంది. ఆ నడిపింపులో 6 వసంతాలు ఎంత సులువుగా గడిచాయో వర్ణింపలేం. అందుకు 'దేవునికి స్తోత్రము'. నా కుటుంబం దేవుని క్రియలను తెలియజేస్తూ వ్రాసే ప్రతి అంశం నూతనమైనదే. అనేకులను ఆలోచింపజేసేవే. ప్రతిదినము మేము వాక్యాన్ని చదువుతూ దాని సారాంశాన్ని గ్రహిస్తుంటాం. ఆ సారాంశాన్ని ముందుగా మా బ్రతుకుల్లో చూపేందుకు ప్రయత్నిస్తూంటాం. అందుకెన్ని ఆటంకాలొచ్చినా, శ్రమలొచ్చినా వెరవం. అందుక్కారణం... మన తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు మమ్మల్ని కాచి కాపాడగల సమర్థులని మేమెరుగుదుము. పని దేవునిది. ఫలితమూ ఆయనదే. మేం కేవలం ఆయన జతపనివారం మాత్రమే. అదే మా ధైర్యం. అందుకే మా ఈ ఆనందం. తండ్రీకుమారుల ఆశ్చర్యకార్యాలను గురించి లోకానికి మరింతగా తెలిపేందుకే ఈ మా పయణం. 7వ, వసంతాన లోకానికి మరిన్ని ఆశ్చర్యకర సంగతులను ఆయననుబట్టి, ఆయనవల్ల తెలుపగలమని సవినయంగా మనవి చేస్తున్నాం. మీ అందరి కొరకు మా కుటుంబ ప్రార్థనల్లో అనుదినం గుర్తు చేసుకుంటున్నాం. మీరూ 'క్రైస్తవనాడు'ను గురించి గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. మా రాతలెట్టివో మా జీవితాలూ అట్టివేనని మరోసారి తెలియజేస్తూ మమ్మల్నెంతగానో ప్రోత్సహిస్తున్న మీ అందరికీ ఈ సందర్భాన మరోసారి కృతజ్ఞతలు తెల్పుతున్నాం.

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

# 'నిధి' అంటే?

గత కొన్నేండ్ల నుండి నిధుల కోసం అన్వేషణలు జరుగుతున్నాయి. మన దేశంలోనైతే గుప్త నిధులు, మొఘలుల నిధులు, శ్రీ కృష్ణదేవరాయులు భద్రపరచిన నిధులను గూర్చి అన్వేషణలు జరుగుతున్నాయనీ వినే ఉంటారు. కొన్ని శతాబ్దాల క్రితం జీవించిన వారు దాచిన నిధుల వెతుకులాటలో శాస్త్రవేత్తలు నిమగ్నమైపోయారు. కొన్నింటిని వెలికితీసారు. మరికొన్నింటిని అన్వేషిస్తున్నారు. అప్పట్లో నిధులంటే వజ్రాలు, మాణిక్యాలు, బంగారునాణేలు మొదలుగునవి. వీటినే వారు ఆస్తులుగా పరిగణించేవారు. అందుచేతనే జాగ్రత్తగా భద్రపరిచేవారు. నేడైతే భవనాలు, భూములు, ధనం, కార్లు వగైరా ఆస్తులుగా పరిగణిస్తున్నారు. ఈ 'లోకం' కోసం బ్రతికేవారు వీటికోసమే ప్రయాసపడతారు. గాని పరలోకం కోసం బ్రతికేవారు కూడా వీటి విషయమై సతమతమైపోవడం ఎంతవరకు న్యాయం? క్రైస్తవులకు దేవుని జ్ఞాన గ్రంథమైన బైబిలే ఆధారం. 'నిధి' అని దేవుడు దేని గూర్చి అన్నారో చూద్దాం...

**★ తన 'నిధులలో' నుండి 'గాలిని' ఆయన బయలువెళ్లజేయును.**

చూచారా! గాలిని తన 'నిధులలో' నుండి బయలువెళ్లజేస్తున్నారని అర్థమౌతుంది. భూమ్మీద కాలుష్యం పెరిగిపోతున్నా... ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన 'గాలి'ని మనం పీలుస్తున్నామంటే అందుక్కారణం ఆయన నిరంతరం 'గాలి'ని బయలువెళ్ళజేస్తున్నారు. ఎందుకంటే భూమ్మీద జీవి ఉనికికి కారణం గాలేనన్నది తెలుసు. జీవం ఉండాలంటే గాలి తప్పనిసరని చదువుకున్నాం. నీటిని తయారుచేయుటకు కూడా గాలి ప్రధాన భూమిక పోషిస్తుందనీ పాఠ్యాంశాల్లో చదువుకున్నాం.

దీనిబట్టి 'నిధి' అంటే అందరినీ బ్రతికించేది, ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించుకొనేదని అర్థమౌతుంది. తద్వారా లోకానికి శ్రేయస్కరంగా ఉండేదని దేవుడు వ్రాయించిన వాక్యంబట్టి గ్రహించాలి. మరి నేడు 'నిధులు' అని అనుకుంటున్నవాటితో ఇవేవైనా జరుగుతున్నాయా? జరిగితే మంచిదే గాని అత్యధికశాతం జరుగుటలేదనే చెప్పాలి. ఆస్తులకోసం తగాదాలు, హత్యలు, కిడ్నాపులు, రక్తసంబంధికులు కూడా వేరైపోవడం, మోసాలు ఇలా చెప్పుకుంటూ పోతే అంతుండదు. ఈ లోకంలో సంపాదించినవే ఆస్తులనుకుంటే పొరపాటే. ఈ పొరపాటును క్రైస్తవేతరులే గాకుండా క్రైస్తవులు కూడా చేయుటవల్ల అనేకమంది ఆధ్యాత్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఆస్తులను కూర్చుకొనుట వలన దేవుడిచ్చే శాంతిని కోల్పోయి, అశాంతి పరులుగా లోకంలో నిర్వీర్యమైపోతున్నారని దేవుని ఎరిగినవారి ఆవేదన. ఆస్తులు ఉండొచ్చు గాని అవి దేవునివలన కలిగినవైయుండాలి. దేవుని ద్వారా కలిగినవైతే అవి పదుగురికి ధారాళంగా వినియోగిస్తారు. అంతేగాని తమసొంత ఆస్తులుగా మలచుకోరు. వారికున్నది అనేకులకు ఉపయోగపడితే దేవుడే మరింత వృద్ధి చేస్తారు. అటువంటి నమ్మకం ఉన్నవారు తప్పనిసరిగా వినియోగిస్తారు. అనేకులకు మాదిరికరంగా ఉంటారు. యేసుక్రీస్తు, ఆయన్ను అనుసరించిన అప్పటి ఆయన శిష్యులు అలానే జీవించారు. వారిని అనుసరించే వారికి మాదిరి ఉంచిపోయారు. ఆ మాదిరిని అనుసరించేవారే 'క్రైస్తవులు'. తద్విరుద్ధంగా బ్రతికే వారందరు క్రైస్తవ ముసుగులోనున్న మోసగాళ్లే! బైబిలునిబట్టి చెప్పాలంటే క్రూరమైన తోడేళ్లు. వీరి జాబితాలో క్రైస్తవులు ఉండరాదనే మా వేదన. అనేకులకు మాదిరిగా ఉండాలన్నదే మా కోరిక కూడా.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

***Head Office :*** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
***Branches :*** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.



*May the Lord continue to bless you and keep you. May God prosper the work of "Christavanaadu" and make it a great blessing for many more long years for many people.*

*Congratulations on entering into the 7th year.*

**Yesupadam**

**Love-n-Care & Bethany Educational Sociaty**

**Visakhapatnam**

దేవుని మహాకృపను బట్టి లక్షలాది మంది ప్రజలకు ఆశీర్వాదకరముగా ఉండునట్లు ప్రారంభించబడిన క్రైస్తవనాడు పత్రిక 7వ సంవత్సరములో అడుగిడిన శుభసందర్భమున క్రైస్తవనాడు ఎడిటర్ గారైన బ్రదర్ వై. కనకరాజుగారికి వారి స్టాఫ్ అందరికి నా శుభములు తెలియజేస్తూ, రాబోవు దినములలో భారతదేశానికి దీవెనకరమైన పత్రికగా వర్ధిల్లాలని ఆశిస్తూ, ప్రార్ధిస్తూ నా శుభములు తెల్పుచున్నాను.



**శామ్యూల్ కర్మోజి & ఫ్యామిలీ** విశాఖపట్నం.

# ఆయన నీతిని వెదుకుట ఎలా?



శ్రీమతి ఎ.కె.ఉదయమతి ట్రిపుల్ ఎం.ఎ.బి.ఇడి చేసారు. జి.వి.యం.సిలో గెజిటెడ్ 'హెచ్ఎం'గా ఉద్యోగ విరమణ చేసారు. దేవుని గూర్చి ఎందరికో సందేహాలు, ప్రశ్నలున్నట్లే ఈమె జీవితాన ఉండేవట! వాటన్నిటికి జవాబును బైబిల్లో చదివి, గ్రహించి తెల్సుకున్నారని ఆమె చెప్పారు. **"దేవుని మీద ఎటువంటి అనుమానాలు, సందేహాలు వచ్చినా ముందు ముందుకు అస్తమాను పడిపోకుండా ఒక్కసారే అన్ని నివృత్తి చేసికొని దేవుని గూర్చి పూర్తిగా తెలుసుకోవాలి. ప్రాణం మీదికి వచ్చినా ఆయనని విడువకుండా నిలబడగలిగేలా సిద్ధపడాలి."** ఈ మాటలు మిమ్మల్ని ఆలోచింపజేస్తున్నాయా? అయితే 'ఆయన నీతిని వెదకుట ఎలా?' పుస్తకాన్ని చదవాల్సిందే!

● విశాఖలో జరిగిన ఏఐసిసి మీటింగ్ వివరాలు ● మత ప్రచారాలు ... మార్పిడులు జరుగుతున్నాయా?! ● ఇంకెప్పుడాలోచిస్తారు?! ● క్రైస్తవుల్లో ధనవంతులు ఉండకూడదా? ధనం సేవకు, పరలోకరాజ్యానికి ఆటంకమా? ● ప్రార్ధన చేస్తే సాతాను పారిపోతాడా? ● షరరబ్బబ్బబ్బ ఇదో భాషా? ● సొమ్ము అనాధలది.. సోకు వీళ్లది, వీరి పిల్లలది. ● రూపాయిలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బైబిల్ కాలేజీలు ● ఆశీర్వాదమంటే స్కోడా కారులు, మేడలేనా?

త్వ ర లో

## మీ జ్ఞాపకాలు మరువలేం : ఎడిటర్



సీనియర్ జర్నలిస్ట్ తోట ప్రభాకర్ గారు మాకు ఈ పరిచర్యకు ఉపయోగకరమైన సంగతులెన్నో నేర్పారు. 'క్రైస్తవనాడు' తొలి సంచిక తర్వాతే ఆయన్ని మాకు పరిచయం చేసి,ఆయన ద్వారా మెలకువలు నేర్పించిన 'దేవునికి స్తోత్రము'. తోట ప్రభాకర్ గారిప్పుడు లేకున్నా...ఆయన జ్ఞాపకాలు మాత్రం మిగిలే ఉన్నాయి. మేమాయనను మరచిందెప్పుడు! ఈ సందర్భాన మరోసారి గుర్తుచేసుకుంటున్నాం.



**7వ, సంవత్సరంలోకి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హృదయపూర్వక అభినందనలు.**


**వై. రామ్మోహనరావు**, ఎం.వి.పి. కోలని, విశాఖ.

Dear Christavaanadu,

Bible Research International Ministries (B.R.I.M) congratulates with a wish of "TRUE THANKS" to Christavanaadu Paper on its 7th Anniversary . Encourage that you always continue with your excellent work, that is very useful to fulfill God's Will in this Post-modern Society.

*ALL THE BEST FOR COMING YEARS....*

**- K.R.John** M.B.Th, Director-BRIM, Hyderabad.







❖ మలేరియా నివారణ దినం. ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు వల్లనే మలేరియా వ్యాపిస్తుందని సర్ రోనాల్డ్ రాస్ క్రీ.శ.1897లో ప్రపంచానికి వెల్లడించిన రోజిది. **ఆగష్టు 20**

❖ క్రీ.శ.1849లో హాట్ఎయిర్ బెలూన్ల సాయంతో ఇటలీలోని వెనిస్ నగరంపై ఆస్ట్రియా బాంబులు జారవిడిచింది. దీన్ని చరిత్రలోనే తొలి వైమానిక దాడిగా పరిగణిస్తారు. **ఆగష్టు 22**

❖ క్రీ.శ.2005లో 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' చట్టానికి లోక్‌సభ ఆమోదం లభించింది. **ఆగష్టు 23**

❖ క్రీ.శ.1891లో కదిలే బొమ్మల కెమెరా(మోషన్ పిక్చర్ కెమెరా) రూపొందించిన థామస్ అల్వా ఎడిసన్ తన ఆవిష్కరణకు మేథో హక్కులు పొందాడు. **ఆగష్టు 24**

❖ క్రీ.శ.1948లో 'జనగణమన'ను జాతీయగీతంగా పరిగణించాలని ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదించారు. క్రీ.శ.1950, జనవరి 24న ఆ ప్రతిపాదన చట్టరూపంలో అమల్లోకి వచ్చింది.

❖ క్రీ.శ. 1997లో ఫారిన్ ఎక్స్ఛేంజ్ రెగ్యులేషన్ యాక్టు(ఫెరా)ను ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్టు(ఫెమా)గా మార్చే బిల్లు కేంద్ర క్యాబినెట్ ఆమోదం పొందింది. **ఆగష్టు 25**

❖ క్రీ.శ.1859లో పెన్సిల్వేనియా(అమెరికా)లోని టిట్సువిల్లెలో తవ్వకాలు జరిపి పెట్రోలియంను వెలికితీశారు. ప్రపంచపు తొలి ఆయిల్‌బావి అది. **ఆగష్టు 26**

❖ క్రీ.శ.2003లో అంగారక గ్రహం భూమికి 3,46,46,416మైళ్ల సమీపంలోకి వచ్చింది. గడచిన 60వేల ఏళ్లలో ఇదే అత్యంత సమీపదూరం. **ఆగష్టు 27**

**'ఉత్తమమైనవాటిని గూర్చి సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి'**(రోమా10:15).




రెవ.ఎమ్.జాన్ మిల్టన్ దంపతులు

ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది మంది క్రైస్తవులు చదివి ఆత్మీయంగా ఆనందిస్తున్న ప్రముఖ పేపరు 'క్రైస్తవనాడు'. అతి తక్కువ సమయంలో క్రైస్తవుల ఆత్మీయ స్థితిని మెరుగు పరచేదిశగా ప్రయాణిస్తున్న ఈ పేపరు 7వ సంవత్సరములో ప్రవేశిస్తున్న శుభ సంధర్భంలో బ్రదర్.కనకరాజు గారికి, వారి కుటుంభ సభ్యులకు నా కుంటుంభ పక్షముగా శుభాకాంక్షలు తెలియపరుస్తూ రాబోయే దినాలలో మన దేశానికే దీవెనకరంగా ఈ పేపరు నడిపింపబడాలని ఆశిస్తూ...



7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

రెవ. డి.ఎస్.ఎన్ రాజు & ఫ్యామిలీ

లోకోక్తి : గొప్ప పనిని ఎవరూ ఆరంభించలేరు. మనం ఆరంభించిన పనే గొప్పది అవుతుంది.
- జింగ్ జిగ్లర్

ఆగస్టు 24న

**రెవ.ఎమ్.జాన్ మిల్టన్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు**

- కుటుంబీకులు మరియు సంఘస్తులు (విశాఖ)






# నరకానికి పోయేదెవరు?!

- **క్రైస్తవులనిపించుకుంటున్నవారు లేక నామకార్ధ క్రైస్తవులు!!**
- **వాక్యము ఎరిగిన వారి విశ్లేషణే ఇది!**

ఇందు మీకేమైనా సందేహాలు, ప్రశ్నలుంటే 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి వ్రాయండి. మీరు వ్రాసిందానిపై తదుపరి విశ్లేషణ లేఖనాన్నిబట్టి ఇవ్వగలం.



ఆశ్చర్యపోకండి! పైన మీరు చదివింది సరిగ్గానే అచ్చయింది.అక్షరదోషాలేం లేవు. అందుకు ఆధారమేంటి అన్న ప్రశ్న మీలో ఆలోచనను రేపాలి. అందుకు బైబిలును పరిశోధించాలి.దైవోద్దేశాలను ఎరగాలి. ఆచరణలో చూపాలి.ఇక వివరణలోకెళ్దాం...

ప్రభువు మనకప్పగించిన పని.. 'సువార్త' చేయమని. సువార్త చేనస్తూ వెళ్తుంటే సూచకక్రియలు వెంబడిస్తాయన్నది దేవుని వాగ్దానం. దాన్నే మరచి అనేకులు 'స్వస్థతా వరం' కలిగినవారిగా మహత్కార్యములను చేసేవారిగా, అద్భుతాలను చేసేవారిగా, దెయ్యాలను వెళ్లగొట్టేవారిగా, ప్రవచనాలు చెప్పేవారిగా తమ్మును తామే కనబర్చుకొనేందుకు తెగ ప్రయాసపడ్తున్నారు.వీరిని నమ్మిన అనేకమంది దేవునికంటే వీరినే ఎక్కువగా ఆరాధిస్తున్నారు. వారేం చెబితే అదే వీరికి శిరోధార్యమన్నట్లుగా ప్రవర్తిస్తుంటారు. వీరంతా దైవోగ్రతకు పాత్రులై తుదకు నశిస్తారంటున్నారు బైబిలు పండితులు. తాము ఏం చేస్తామని ప్రగల్భాలు పలుకుతారో అవే వారి నేత్తిపై వస్తున్నాయి. అవే వారిని శాపానికి గురిచేస్తుంటాయి. వాటివల్లనే తమ దేహాలకు, తుదకు ఆత్మలకు అంతుపట్టని రోగాలతో నశించి'పోతున్నారు' నరకాగ్నికి. అందుక్కారణం? ఈ వాక్యాలే అంటున్నారు.

**★ ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. 'ఆ దినమందు' 'అనేకులు' నన్ను చూచి – ప్రభువా, ప్రభువా, 'మేము' నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా?అని చెప్పుదురు. అప్పుడు – నేను మిమ్మును 'ఎన్నడును' ఎరుగను; 'అక్రమము' చేయువారలారా, 'నా యొద్దనుండి పొండని' వారితో చెప్పుదును. కాబట్టి యీ నా 'మాటలు విని' 'వాటిచొప్పున' 'చేయు' ప్రతివాడు బండమీదతన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును.**

ఆశ్చర్యం కల్గుతుందా లేదా? పై వాక్యాలను విశ్లేషించి చూద్దాం. అనేకులకు తెలియని సంగతులు మనకు తెలుస్తాయి. అవే మనల్ని రక్షిస్తాయి. మహిమ నుంచి అధిక మహిమకు తీసుకెళ్తాయి. రండి, సవివరంగా వాక్యాలను గ్రహించుకుంటూ ముందుకెళ్దాం...

యేసుని ప్రభువా అని పిలుచువారెవరు? ఆయన్ను అంగీకరించువారే కదా! అంటే క్రైస్తవులు. క్రీస్తుని అనుసరించువారే క్రైస్తవులు. ఆయనమాట వినాలి.దాన్ని తమ బ్రతుకుల్లో ఆచరణలో చూపాలి. అంతకుమించి చేసేవారందరూ వేషధారకులేగాని క్రైస్తవులు కారు. సమాజంలో క్రైస్తవులనిపించుకునేందుకే ప్రాముఖ్యాన్నిస్తారు అట్టివారు. అందువల్ల మనం క్రైస్తవులమా? లేక క్రైస్తవులనిపించుకుంటూ క్రీస్తు మాటలను పెడచెవిన పెడుతున్న వారమా అన్నదిఎవరికి వారే సరిచూచుకొనుటమేలు.

వాక్యంలో... యేసుని వారు ప్రభువా, ప్రభువా అంటున్నారు. ఏవేం చేసారో అవన్నీ నీ నామముననే చేసామని యేసుకే చెబుతున్నారు.. కాని, ఆయనేం చెప్పారో గ్రహించలేదు. గ్రహిస్తే మొదట్లో మీరు చదివిన సువార్త చేయమన్న 'పని'వారు చేసుండేవారు. సువార్త ప్రకటించుట విడిచారు. వీరికిష్టమైనట్లు.. స్వస్థతలు చేసారంటున్నారు. ప్రవచించామంటున్నారు. అద్భుతాలు చేసామంటున్నారు. దెయ్యాలను వెళ్లగొట్టామంటున్నారు. అవన్నీ ప్రభువే వీరిని చేయమన్నట్లు ప్రభువుతోనే చెబుతున్నట్లు పై వాక్యం ద్వారా మనకు అర్ధమౌతుంది. ఇది దేవుడు చెప్పిందీకాదు, దేవుని దృష్టిలో 'క్రమమూ' కాదు. లేఖనాలను ఎరుగక వారు పొరబడుట వల్ల జరిగిన అక్రమం. తద్వారా లేఖనాలను వారతిక్రమించారని సులువుగా గ్రహించగలం. మరి క్రమమేంటి? క్రమమంటే.. కేవలం సువార్త ప్రకటించుటే! వారు చేసినవన్నీ ఆయన చేయమని చెప్పలేదు. వాటివల్ల శరీరానికి మేలు జరగొచ్చునేమోగాని 'ఆత్మకు' ఏ మేలూ ఒనగూడదు. దేవుడు ఆత్మల రక్షణ కొరకు సువార్తను నియమించారు. తద్వారా మాత్రమే సూచక క్రియలైనా, స్వస్థతలైనా జరుగుతాయని బైబిల్లో చూడగలం.అలాగే దేవుని అనగా వాక్యాన్ని ప్రేమించేవారికి అన్నీ సమకూడి జరుగుతాయని బైబిలు ఖండితంగా చెబుతుంది. సువార్త వల్ల ఆత్మ రక్షించబడుతుందని వాక్యం చెబుతుంది. ఆత్మ రక్షించబడితే శరీరం దానిచే నడుపబడుతుంది. ప్రభువును మహిమపరుస్తుంది. తుదకు ఆత్మ పరలోకానికి చేరుతుంది.

అందుకోనమే ప్రభువు వచ్చారు. ఈ ప్రాముఖ్యమైన సంగతిని మరచారు కాబట్టే ప్రభువు వారిని అక్రమము చేయువారలారా అని గద్దిస్తున్నారు. గద్దించడమే కాదు, నేను మిమ్మల్ని 'ఎన్నడును' ఎరుగనంటున్నారు. అంటే వారి జీవితాంతం వరకు ప్రభువు దృష్టిలో పడే కనీస క్రియ ఏదీ చేయలేదన్నమాట. అందుకే ప్రభువు 'ఎన్నడును' అని వ్రాయించారు. అంతేగాక నా యొద్దనుండి పొండనివారిని అంటున్నారు. ఆయన దగ్గర లేకుంటే ఎక్కడికి వెళ్తారు? నరకానికేగా! అట్టి వారందరూ నరకాగ్నికి పాత్రులేనని వాక్యం నిర్ద్వందంగా చెబుతుంది. జాగ్రత్త సుమా! మరేంచేయాలి? అదీ ప్రభువు అక్కడే చెప్పారు.

ఆయన చెప్పినది వినాలి. దాన్ని ఆచరణలో చూపాలి.అట్టి వారే క్రీస్తు అనే బండ మీద తమ ఇళ్లు కట్టుకున్నవారని లేఖనం చెబుతుంది. 'క్రైస్తవనాడు' పాఠకులందరూ లేఖనాలను గౌరవిస్తారనే నా నమ్మిక. యేసు మాటలే నిత్యజీవం.అది మరువకండెన్నడూ! ఎవరేం చెప్పినా వినండి. అవి లేఖనాలకు అనుకూలంగా ఉన్నవా లేవాయని సరిచూడండి. మీరు తప్పక మేలు పొందగలగడమే గాక మరనేకులకు మేలు చేయ సమర్ధులౌతారు. మనకట్టి స్థితినిచ్చిన 'దేవునికి స్తోత్రము'.

నరకానికి పోయేది లేఖనాలను అతిక్రమించే 'క్రైస్తవ వేషధారులే'. క్రైస్తవులు ఇక్కడ తమ యాత్రానంతరం తిరిగి కన్పించేది పరదైసులోనే. అదీ ప్రభువు రాకడకు మునుపే ఈ లోకంలో మన యాత్ర ముగిస్తే. ముగించకమునుపే ప్రభువు వస్తే 'క్రైస్తవులు' కన్పించేది 'పరలోకంలోనే'. అట్టి స్థితికి మనల్ని చేరుస్తున్న యేసుక్రీస్తు ద్వారా మనందరి పరలోకపు తండ్రియైన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా.



**రెవ.వి.సుకుమార్**
సెక్రటరీ,
కరుణానిలయం
సేవాసంస్థ
దాకమర్రి

'క్రైస్తవనాడు' ఆధ్యాత్మిక సామాజిక క్రైస్తవ పక్ష పత్రిక 7వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న శుభతరుణంలో రానున్న సంవత్సారాల్లో ఇంకా ఎన్నో వాస్తవాలను నిష్పక్ష పాతంగా వెల్లడి చేసి క్రైస్తవ సమాజమునకు మరింత వన్నె తేవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా!




**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హార్ధిక శుభాకాంక్షలు**

## రెవ.ఎ. రవిబాబు
గాజువాక, విశాఖ.

**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు, ఆశీస్సులు.**



## రెవ. ఎం. జాన్‌పాల్
సబ్బవరం, విశాఖ.



తమ దర్శనము మరియు నిర్విరామ కృషి ఫలితముగా దైవాశీర్వాదము 6 సంవత్సరాలు 'క్రైస్తవనాడు' ద్వారా ప్రజలందరికి వ్యాపించుట దేవునికి మహిమ. సంఘమునకు క్షేమాభివృద్ధి. క్రైస్తవేతర సమాజమునకు రక్షణార్ధము. ఇకపై మీ ప్రయాస ప్రభువులో బహుగా ఫలింపవలెనని ఆశిస్తూ, ప్రార్థిస్తూ శుభములు తెలియజేయుచున్నాను.

**పాస్టర్.జి.జాన్ పీటర్**
విశాఖ.

**ఇదీ సంగతి..!** దేవుని, క్రీస్తుని వెతికేందుకు లేదు బైబిలు పరిశోధన. విదేశీ దొరల్ని వెతికేందుకే ఇంటర్‌నెట్ శోధన. – వైకెయార్

**వేషధారణ బ్రతుకులు**

● నోరిప్పితే ప్రేమ.. చేతలన్నీ డ్రామాలే!

● మొదట 'కాసు' పిదపే 'యేసు'!









➤ ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ వినియోగంలో ఉన్న ఐదు కరెన్సీలు డాలర్, యూరో, పౌండ్, దినార్, రూపాయి.

➤ ముప్పయి సంవత్సరాలు దాటిన తర్వాత మనిషికి వాసనను పసిగట్టే సామర్థ్యం క్రమంగా తగ్గిపోతుందట.



➤ అమెరికాలో ఒకే ఒక్క వ్యక్తి జయంతికి ప్రభుత్వం సెలవు దినాన్ని ప్రకటిస్తుంది. ఆ వ్యక్తి జార్జ్ వాషింగ్‌టన్.

➤ 1666లో జరిగిన ఒక అగ్నిప్రమాదంలో లండన్ సగం కాలిపోయింది. కానీ ఆ సంఘటనలో గాయపడింది కేవలం ఆరుగురే.

➤ 2001 జనాభా లెక్కల ప్రకారం ఉద్యోగం సంపాదించిన ప్రతి పదిమంది ఇంజినీర్లలో ఒక మహిళ ఉన్నారు.

➤ చీమలు ఆహారాన్ని నోటితో నమలలేవు. కొండెల్లాంటి రెండు దవడలతో ఆహారంలోని రసాన్ని మాత్రమే పీల్చుకుంటాయి.

➤ మనిషి లాలాజలం నీటికంటే మూడు రెట్లు దళసరిగా ఉంటుంది.

➤ అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం ఇంగ్లాండ్ దేశంకన్నా పెద్దది.



➤ అమెరికాలో ఉన్న మొత్తం ఉద్యోగుల్లో నలభై శాతం మంది మహిళలేనట.

➤ నిమిషానికి రెండు వందల పదాలు చదివితే అది సగటు వేగం. కాని ప్రతి ఐదుగురిలో ఇద్దరికి మాత్రమే ఆ వేగం ఉంటోందని ఒక సర్వేలో తేలింది.

➤ ఆవుపాలల్లోకన్నా మేకపాలలో విటమిన్ 'ఎ' అధికంగా ఉంటుంది.




➤ మానవ శరీరం వెయ్యికి పైగా జాతుల బ్యాక్టీరియాకు ఆవాసం.

➤ సాలీడు గూడు అల్లేందుకు ఉపయోగపడే దారాల్ని జిగురు రూపంలో స్రవించే గ్రంథులను 'స్పిన్నరెట్స్' అంటారు.

➤ హాబీల్లో గార్డెనింగ్ మరీ ఖరీదైనదిగా మారిపోతోంది. ఆ హాబీ ఉన్నవాళ్లు సంవత్సరానికి లక్షల కొద్దీ ఖర్చు చేస్తున్నారని సర్వేలు చెప్తున్నాయి.

➤మనం తలకిందులుగా నిలబడి ఏదైనా తిన్నా అది తిన్నగా జీర్ణాశయంలోకే వెళుతుంది.



➤ సహజంగా లెదర్‌కి ఎలాంటి వాసనా ఉండదు. బూట్లూ చెప్పులూ తయారు చేయడానికి చర్మాన్ని ట్యాన్ చేయడంవల్ల వచ్చే వాసన అది.

➤ ప్రపంచవ్యాప్తంగా ఒకే తేదీన పుట్టినరోజు జరుపుకునే వారు ఇంచుమించు 180 లక్షల మంది ఉంటారట. కాని ఫిబ్రవరి 29న బర్త్ డే జరుపుకుంటున్న వాళ్లు 45లక్షల మందే ఉన్నారట.

➤ ఒకసారి ఆవులించడానికి పట్టే సగటు సమయం ఆరు సెకండ్లు.

➤ 'ఓరల్ బి' అంటే ఓరల్ హైజీన్-బెటర్ అని అర్థం.

➤ సగటున రెండువందల కోట్ల మందిలో ఒకరు మాత్రమే 116 ఏళ్లకు మించి బతుకుతారు.

➤ మానవ ప్రత్యుత్పత్తి అవయవాలను పోలిన వస్తువులను అమ్మడం, కొనడం, కలిగి ఉండటం అలబామా(అమెరికా)లో నిషిద్ధం.

➤ స్పెయిన్ అంటే కుందేళ్ల భూమి.



➤ కోతిని చూడగానే వెక్కిరించటం మన దేశంలో సరదాగా భావిస్తారు. కాని మియామి దేశంలో కోతినే కాదు ఏ జంతువును వెక్కిరించినట్టు కనిపించినా అంతే సంగతులు.... జరిమానా కట్టేందుకో, జైలుకు వెళ్లడానికో ఏదో ఒకదానికి సిద్ధంగా ఉండాలి.

➤ పిల్లల ఎదుగుదల సంవత్సరంలోని మిగతా అన్నికాలాలకంటే వసంత కాలంలోఅధికమన్నది ఒక అధ్యయనం.

➤ మెక్‌డోనాల్డ్స్ 1955నుంచి ఇప్పటి వరకూ వంద బిలియన్‌ల హోమ్‌బర్గర్స్ అమ్మింది.

➤ అమెరికాలో మెక్‌డోనాల్డ్ రెస్టారెంట్ లేని ఒకే ఒక్క రాజధాని నగరం మాంట్ పిలియర్.

# యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేరిన క్రీస్తు జన్మస్థలం



కె.చిట్టిబాబు
(అసిస్టెంట్ డైరెక్టర్,
పురాతత్వ మరియు
పరిశోధనశాఖ)
విజయవాడ.



ఐక్యరాజ్య సమితిలో ఒక అంగమైన యునెస్కో (UNITED NATIONS EDUCATIONAL, SCIENTIFIC AND CULTURAL ORGANISATION) వారసత్వ కట్టడాలను, స్థలాలను గుర్తించటంలో భాగముగా ప్రపంచ వారసత్వ స్థలాలు/కట్టడాలును గుర్తించి వాటిని జాబితాలో చేరుస్తుంది. ఈ జాబితాలో స్థానం పొందిన ప్రపంచ ఖ్యాతిగాంచిన పురాతన కట్టడాలు, స్థలాలలో జీర్ణావస్థలో వున్నవాటిని పునరుద్ధరించి వాటిని పరిరక్షించే భాధ్యత స్వీకరిస్తుంది.

యునెస్కోలో రష్యా రాయబారి ఎలినోరా మిత్రాపనోవా అధ్యక్షతన జరిగిన 36వ ప్రపంచ వారసత్వ సంపద కమిటీ సమావేశాలు దాదాపు రెండు వారాల పాటు కొనసాగి జూన్29, 2012 తేదీన జరిగిన ముగింపు సమావేశములో ఇశ్రాయేలు, అమెరికా దేశాలు వ్యతిరేఖించినప్పటికి జరిగిన రహస్య ఓటింగ్‌లో 13-6 ఓట్ల ఆధిక్యతతో బెత్లేహేము చర్చి లేక 'చర్చి ఆఫ్ నేటివిటి'గా పిలువబడుతున్న క్రీస్తు జన్మస్థలం ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో చేత గుర్తింపబడి వాటి జాబితాలో చేర్చటం జరిగినది. ఇట్టి చర్య ప్రపంచ క్రైస్తవ చరిత్రలో ఒక సంతోషకరమైన ఘట్టం.

ప్రాచీన కాలమునుండి తరతరాలుగా నిరంతరాయంగా ఆరాధనలతో కొనసాగుతున్న ఈ బాసిలికాగా పిలువబడే 'చర్చి ఆఫ్ నేటివిటి' పాలస్తీనా భూభాగములోగల బెత్లేహేము పట్టణంనందు గలదు. ఈ ప్రాచీన దేవాలయము క్రీ.శ. 326సం॥లో కానిస్టటైన్ మరియు అతని తల్లి హెలెన్‌చే క్రీస్తు జన్మించిన గుహ యొక్క పై భాగమున క్రీస్తు జన్మ స్థితికి సూచికగా ఈ బాసిలికా నిర్మాణము చేపట్టియున్నారు. ఈ నిర్మాణమును అతి పవిత్రమైన బాసిలికాగా క్రైస్తవులు గుర్తించి ఇచ్చట ఎడతెగక ఆరాధనలు జరుపుతూ వుంటారు. ఇచ్చటనే క్రీస్తు జన్మించినాడన్నది తరతరాల క్రైస్తవవిశ్వాసము. ఈ బాసిలికా నిర్మాణము క్రీ.శ. 326లో ప్రారంభమై క్రీ.శ.565సం॥నకు పూర్తి గావింపబడినది. నేటికి ఈ బాసిలికా 'చర్చి ఆఫ్ నేటివిటి'గా పిలువబడుతున్నది. ఈ స్థలము నేటికి క్రైస్తవులకు, ముస్లింలకు పవిత్ర యాత్రస్థలముగా విలసిల్లుతుంది.

ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో చేత గుర్తింపబడి, వాటి జాబితాలో చేర్చబడిన మొట్టమొటది పాలస్తీనా కట్టడం ఈ 'చర్చి ఆఫ్ నేటివిటి'. అంతే కాకుండా ఈ దేవాలయమును అత్యంత ప్రమాదకర పరిస్థితిలోవున్న ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితోలో ఒకటిగా చేర్చి ఈ బాసిలికాను పరిరక్షించుటకు యునెస్కో తీసుకున్న నిర్ణయాలు, చేపడుతున్న చర్యలు శ్లాఘనీయం.

నజరేయుడైన యేసుక్రీస్తు జన్మస్థలమును ధృవీకరించుతూ జస్టిన్ మార్టియార్ (క్రీ.శ.100-165)అనే అపోస్తులుడు తన పుస్తకములో పవిత్రమైన యేసుక్రీస్తు కుటుంబము బెత్లేహేము పట్టణ చివరనగల గుహలోనికి శరణార్థులుగా వచ్చియున్నారని యేసేపు ఈ గుహలో నివాసము ఏర్పాటు చేసికొనినట్లు, యేసు జన్మించిన తరువాత ఒక పశువుల తొట్టిలో బాలయేసును ఉంచినట్లు, ఆరేబియా నుండి వచ్చిన 'మాగి' అనే స్త్రీ బాలయేసును కనుగొనెనని ఆరిజన్ అలెగ్జాండ్రియా (185-254)తన రచనలో పేర్కొన్నాడు.

బెత్లేహేము నందుగల ఈ గుహలో ఏ ప్రాంతమందు యేసు జన్మించిన తరువాత ఆ శిశువు పొత్తి గుడ్డలతో చుట్టబడి తొట్టెలో పరుండ బెట్టిన ప్రదేశాలపై కొంత అస్పష్టత ఉన్నప్పటికి, క్రైస్తవులు ఒకే విశ్వాసములో వున్నారు. అదేమనగా నజరేయుడైన యేసుక్రీస్తు ఈ గుహలోనే జన్మించినాడని. ఇది రూఢి పరచుకొని తమ ఆరాధనలు ఈ ప్రాంతములోనే నిరంతరం జరుపుతున్నారు.

క్రీ.శ.420సం॥లో జెరేమో అనే చర్చి ఫాదర్ బెత్లేహేములో మరణించినారు. ఈయన తన జీవితకాలములో జరిగిన సంఘటనలు గురించి చెప్పిన దానిని బట్టి ఒకానొక కాలములో యేసుక్రీస్తు జన్మించిన ఈ పవిత్ర గుహను, యేసుక్రీస్తు జ్ఞాపకాలను చెరిపివేయాలనే ఉద్దేశముతో అదోనీస్-తాముజ్ అనే అన్యదేవతను ఈ గుహలోని ఒక భాగమునందు ప్రతిష్టించినట్లు చెప్పియున్నారు.

ఈ 'చర్చి ఆఫ్ నేటివిటీ' గుహ అంతార్భగము లేక బాసిలికా క్రింది భాగమునగల గుహలో క్రీస్తు జన్మస్థలమును గుర్తించగా, ఈ స్థలము బలిపీఠము(ALTAR)నకు క్రింది భాగములో 14 వెండితో చేసిన తారలతో గుర్తింపబడి ఆ తారల చుట్టూ వెండి దీపాలతో అలంకృతమైనది. ఈ బలిపీఠము యొక్క ఆచారవ్యవహారాలన్నింటిపై ఆర్మేనియన్ అపోస్తలిక్ ప్రభావము ఉన్నప్పటికి ఇక్కడ ఆరాధనకు అన్ని శాఖలువారు నిర్వహిస్తారు. ఈ గుహలోగల మరియొక బలిపీఠము ఉన్న ప్రాంతములో బాలయేసుని పశువుల తొట్టిలో పరుండబెట్టిన ప్రాంతముగా గుర్తించబడింది. ఈ ఆల్టర్ ఆచారవ్యవహారాలు రోమన్ కేథలిక్ వారిచే నిర్వహించబడుతుంది.

ప్రస్తుతము ఈ బాసిలికా 'చర్చి ఆఫ్ నేటివిటీ' ప్రమాదకర స్థితిలోవున్న వంద పురాతన కట్టడాలలో ఒకటిగా 2008సం॥లో వరల్డ్ మాన్యుమెంట్స్ ఫండ్‌చే గుర్తింపబడియున్నది. ఈ కప్పునకు వాడిన కొయ్యి దూలములు వర్షమునకు తడిచి కుళ్ళిపోయి విరిగి కూలిపోవుటకు సిద్ధంగా ఉన్నవి. వీటిని 19వ శతాబ్దంలో అమర్చిన తరువాత ఇంతవరకు వాటిని తొలగించి వాటి స్థానములో క్రొత్త వాటిని అమర్చియడంలేదు. దీని వలన చర్చిరూఫ్ కూలిపోయే ప్రమాదకర పరిస్థితిలో ఉంది. దీని వలన ఆలయములోగల క్రీ.శ.12వ శతాబ్దానికి చెందిన మోజాయిక్స్ మరియు పెయింటింగ్స్ పాడైపోతున్నవి. వర్షపునీరు దూలాలగుండా లోనికి ప్రవేశించుటవలన కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదము పొంచియున్నది. అలాగే క్రీ.శ.1834లో ఈ ప్రాంతములో సంభవించిన భూకంపము లాంటిది తిరిగి ఇక్కడ సంభవించినట్లైయితే ఘోరమైన పెనుముప్పు ఈ బాసిలికాకు తప్పదు.

ఈ 'చర్చి ఆఫ్ నేటివిటీ'కి సంరక్షకులుగా ఉంటున్న గ్రీకు ఆర్థోడెక్స్ చర్చి, ఆర్మేనియన్ చర్చి మరియు ఫ్రాన్స్ సికాన్ ఆర్డర్‌వారు కలసి సంయుక్తముగా ఈ బెత్లేహేము చర్చిని సంరక్షించుకోవలసిన అవసరము ఏర్పడినది. అలాగే ఇశ్రాయేలు మరియు పాలస్తీనా ప్రభుత్వ అధికార సంస్థలు సంయుక్తముగా ఈ బాసిలికాను సంరక్షించుకోవలసిన అవసరత ఏర్పడినది. క్రీ.శ.2010సం॥లో పాలస్తీనా అధికారిక సంస్థ ఈ బాసిలికా పరిరక్షణ కోసం మల్టి మిలియన్ డాలర్లు ఖర్చుతో పరిరక్షణ పనులు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించినట్లు అధికార ప్రకటన విడుదల చేసియుండుట గమనార్హము.

ఇటువంటి ప్రమాదకర స్థితిలోఉన్న 'చర్చి ఆఫ్ నేటివిటీ'ని సంరక్షించే ఉద్దేశ్యముతో యునెస్కోవారు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించి వాటి జాబితాలో దీనిని చేర్చటంవలన క్రైస్తవ సమాజము వ్యక్తపరచింది.. ఇకనైన ఈ పవిత్ర బెత్లేహేము ఆలయము యునెస్కోవారి చేతులలో భద్రముగా పరిక్షింపబడుతుందని ఆశించుదాం.

# సువార్తకు ప్రాముఖ్యత : త్రినిటి

***విశాఖ :*** నగరంలో ప్రముఖ లూథరన్ చర్చి త్రినిటి. చర్చి కార్యక్రమాలకు ఎంతో ప్రాముఖ్యత నిస్తారు వారు. అంతకు మించిన ప్రాముఖ్యతను వారు సువార్త ప్రకటనకు ఇస్తున్నారు. అందులో భాగంగానే ప్రతీనెల ఏదో ఓ ప్రాంతానికి సంఘస్తులు బస్సుల్లో వెళ్లి మరీ సువార్త ప్రకటిస్తున్నారు. అందులో భాగంగానే విశాఖలోగల ఆరిలోవ ప్రాంతంలో సంఘస్తులు సువార్త జరిపారు. ఈకార్యక్రమంలో సంఘ ఛైర్మన్ పి. రమేష్‌బాబు తదితర పెద్దలూ పాల్గొని సంఘస్తుల్లో మరింత ఉత్తేజాన్ని కలిగించారనే వారంటున్నారు. ప్రముఖ సంఘాలు కేవలం తమ కార్యాలయాలందే నిమగ్నమై ఉంటాయని వింటుంటాం. అందుకు విరుద్ధంగా త్రినిటి లూథరన్ చర్చివారు సువార్తకు ప్రాముఖ్యతనిచ్చుట ఎంతైనా అభినందించదగినదని, దీన్ని అన్ని సంఘాలూ ఆచరణలో చూపాలని విశ్వాసులు కోరుతున్నారు.





## 7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాభినందనలు.

**రెవ. డా. విజయ చిత్రాంజన్**
**గాజువాక, విశాఖ.**

### బ్రదర్ ప్రేమ్‌కుమార్ గార్కి మాతృవియోగం




ప్రభువునందు నిద్రించిన

**అల్లంపల్లి రాములమ్మ**

కుమారులు, కుమార్తెలు, అల్లుళ్ళు, కోడళ్లు, మనుమలు, మనుమరాళ్లు, బంధుమిత్రులు.

సదాశివ్ పేట్, మెదక్ జిల్లా.

మహిమ ప్రవేశం 18-8-2012



బ్రదర్ ప్రేమ్ కుమార్ గారి తల్లి అల్లంపల్లి రాములమ్మ గారు ఆగస్టు 18న ప్రభువునందు నిద్రించారు. ఈయన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై. కనకరాజు గార్కి అల్లుడు. బ్రదర్ ప్రేమ్ కుమార్ గారి కుటుంబానికి ఇకపై తల్లిని మరిపించే ఆదరణ ఇచ్చేది ప్రభువే.




**లోకోక్తి : క్షమించడం మంచి పని. మరచిపోవడం ఉత్తమమైన పని - బ్రౌనింగ్**

## ట్రినిటి నూతన ట్రెజరర్‌గా సామ్యూల్ థియోడర్



***విశాఖ :*** స్థానిక జగదాంబ సెంటర్‌లోనున్న ప్రముఖ చర్చియైన ట్రినిటి లూథరన్‌కు ఇ. సామ్యూల్ థియోడర్ నూతన ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో పోర్టులో పనిచేసేవారు. విశాఖలో ప్రముఖ క్రైస్తవనాయకులెందరో ఈయనతోబాటే పోర్టులో పనిచేసిన వారేనని తెలుస్తోంది. సామ్యూల్ థియోడర్ ట్రెజరర్‌గా రెండేళ్లు ఉంటారని తెలిపారు. ట్రినిటీ తరపున రాబోవు రెండేళ్లలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్న తలంపు కలిగున్నారు నూతన ట్రెజరర్ సామ్యూల్ థియోడర్. అందుకు అనుకూలంగానే ఉంటారా సంఘపెద్దలు ఎల్లప్పుడు.




(మొదటిపేజీ తరువాయి...)

దేవుళ్ల పేరున చరిత్రలో జరిగిన మారణహోమాలు మనకు తెలియనివి కావు. ఇప్పటికీ అవి అనేక చోట్ల జరుగుతున్నాయని వింటుంటాం. మీడియాలో చూస్తుంటాం. ఇప్పుడు మనమాలోతుల్లోకి వెళ్ళొద్దుగాని 'దేవుడు' అంటే ఎవరు? ఎలా ఉంటారు? అన్న దానికి బైబిల్ ఎంత బాగా చెప్పిందో ఓసారి చూడాలి, ఆలోచంచాలి. బైబిలిచ్చే సాక్ష్యమేంటో కొంతలో కొంతైనా తెలుసుకోవాలి.

ఓ మనిషి మానవతా దృక్పథంతో మరో మనిషికి సాయం చేస్తే ఆ మనిషిని దేవునితో పోల్చుట చూస్తున్నాం. ఆపదల్లో ఆదుకున్న వారినీ దేవునితో సమానం చేసి మాట్లాడుటా తెల్సిందే. "ఓ మనిషిని 'దేవుడులాంటివారు' అని పోల్చతగునేమోగాని దేవుడనతగదు." అవునా కాదో మీరాలోచించాలి.

దేవుడు 'పరిశుద్ధుడు' అని ఘంటాపథంగా బైబిలు చెబుతుంది. 'పరిశుద్ధుడు' అని ఓ మనిషి తన జీవితకాలమంతటిలోను పిలిపించుకోలేడు.. పిలిపించుకోరాదు. ఎందుకంటే ఇంకా జీవించి ఉన్నాడు కాబట్టి చనిపోయేలోపు ఆ మనిషి జీవితం ఎలా ఉంటుందో ఎరుగుట జరిగే పని కాదు. పరిశుద్ధత పోగొట్టుకొనే అవకాశం జీవితంలో ఏక్షణమైనా సంభవించవచ్చు. ఇది నమ్మకతప్పదెవరైనా! అందువల్లే యేసుక్రీస్తు జీవించిన దినాల్లో ఓ వ్యక్తి యేసుని 'సద్భోధకుడా' అని సంభోధిస్తే ఆయన ఒప్పలేదు. దేవుడొక్కడే 'సత్పురుషుడని' యేసు ఆ వ్యక్తికి చెబుతూ అక్కడున్న వారికావిషయాన్ని తేటతెల్లం చేసినట్లు బైబిల్లో చదువగలం. అప్పటి వరకు ఎటువంటి మచ్చా తన జీవితంలోలేకున్నా ఆ పిలుపును యేసు ఒప్పలేదు. అందుక్కారణం.? ఆయనప్పటికీ జీవించే ఉన్నారు. ఎవరైనా మనల్ని అలా పిలిచినా మనమా ఘనత దేవునికే ఆపాదించాలని దానివల్ల లోకానికో పాఠం నేర్పారు యేసు. అదే మాకు మాదిరి.

మరణము వరకు పరిశుద్ధత కలిగిజీవించారు యేసు. అది అసామాన్యమైన సంగతి. అది ఆయనకే చెల్లింది. చరిత్రలో ఇప్పటివరకు అలా జీవించిన వారెవరూ ఉన్నట్లు దాఖలాలు లేవు. 'మంచిగా జీవించుట వేరు. 'పరిశుద్ధత' కలిగి జీవించుట వేరన్నది గ్రహించాలి.' యేసు మంచిగా జీవించారు. గొప్పగా జీవించారు. మరి ముఖ్యంగా ఎంతో కష్టతరమైన పరిశుద్ధ జీవన విధానాన్ని లోకానికి కనుపరచారు. బైబిలు ద్వారా సాక్ష్యమిచ్చారు.

దైవాంశసంభూతులంటూ ఆస్తులు, విల్లాలు, విలాసవంతమైన రాజప్రసాదాల వంటి స్థిరాస్తులు, చరాస్తులు కూర్చుకొనే వారెందరి గురించో మనం విన్నాం.. వింటున్నాం. ఆధ్యాత్మిక ముసుగులో ఆస్తుల సంపాదనకే అధిక ప్రాధాన్యమిస్తున్న వారినీ చూస్తున్నాం. అందు అన్ని మతాల వారూ ఉన్నారు. క్రైస్తవులని పించుకొంటున్న వారికీ మినహాయింపులేదుకాని యేసు మాత్రం లేరు. ఆయనకున్న అప్పటి శిష్యులూ లేరని బైబిల్లో వ్రాయబడినవే రుజువు పరుస్తాయి. విశ్వసృష్టి దేవునిది. అందు భూగోళం ఓ చిన్న గ్రహం. ఆ గ్రహంలో కొన్ని ఎకరాల భూమి ఆయనకు అవసరమా? అలాగే వజ్రవైఢూర్యాలు, బంగారం, తదితర వస్తువులు ఆయనకెందుకు? ఆలోచించాలి! అవేవీ ఆయనకు అక్కర్లేదు. అవన్నీ పిల్లలమైన మన కోసమే. లోకాన ఉన్నవారందరూ ఆయన పిల్లలే. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అన్న భావన మనుష్యుల్లోనేగాని దేవునిలో లేదు. ఆయనకు అందరూ సమానమే. అట్టి దేవున్ని తన శరీరమందు బ్రతుకుకాలంలో యేసు చూపారు. నన్ను చూస్తే ఆయన్ను చూచినట్లేనని దేవుని గురించి చెప్పారు. నా ప్రియకుమారుడు అని దేవునిచే పిలువబడ్డారు. మా బోటివారనేకులచే కొనియాడ బడుచున్నారు. మరనేకులకు ప్రకటించబడుచున్నారు. తన్ను అంగీకరించిన వారందర్నీ తన స్వరూపానికి మార్చుకొనేందుకు బైబిలు వాక్య సారాంశంగా మా చెంత ఉన్నారు. మా హృదయాన నిండుతూ మమ్మల్నీ దినదినానికి ఆ సారాంశమే మార్పుకు గురిచేస్తుంది. లోకానికి కనుపరుస్తుంది. వాటిని చదివిగ్రహించి ఆచరణలోచూపేవారే క్రైస్తవులు. ఆచరణే మమ్మల్ని ఆయన మార్గాన నడిపిస్తుంది. తుదకు ఆయనలా మారుస్తుందన్నది బైబిలు భరోసా. క్రైస్తవులందరి ప్రగాఢ నమ్మకం. మమ్మల్ని దేవుని యెదుట పరిశుద్ధులుగా ఆ యేసు మాటలు, చేతలే నిలబెడతాయి. మాకు భయం కల్గించేవి ఆయన మాటలే. 'నేను పరిశుద్ధుడను మీరును పరిశుద్ధులుగా ఉండాలన్నారు'. అలాగే నాడున్న సమాజాన్ని 'నాలో పాపముందని మీలో ఎవడు స్థాపించును' అనీ ప్రశ్నించారు. పై రెండు మాటలు మమ్మల్ని ఎంతో భయానికి గురిచేస్తుంటాయి. అలా అనేందుకు ఎంత దమ్ముండాలి? ఎంత నిబద్ధత కలిగి జీవించాలి. ఆ మాదిరి చూపాలంటే మేము అలా ప్రశ్నించాలిగా? అందుకే యేసు మాటలు కొన్ని మమ్మల్ని భయపెడుతుంటాయి. దేవునిలో 'భయభక్తులు' కలిగి ఉండేట్లు చేస్తుంటాయన్నది నిస్సందేహం.

యేసులా ఈ లోకాన ఎవడూ ఎప్పుడూ ఎక్కడా పై విధంగా ప్రశ్నించలేదని మేం వింటుంటే మా ఆశ్చర్యానికి, ఆనందానికి అవధులే ఉండవు. అందుకే యేసుక్రీస్తుని బైబిలును బట్టి 'పరిశుద్ధుడైన దేవునిగా' పూజిస్తుంటాం. ఆ పరిశుద్ధుడైన దేవుని మరనేకులకు పరిచయం చేస్తుంటాం.. ప్రకటిస్తుంటాం. అది ఆయన తన్ను వెంబడించే వారికి అప్పగించిన 'పని' అని బైబిలు చెబుతుంది. 'పని'వాడు జీతానికిపాత్రుడన్నారాయన. అందుకే ఆ పని నెరవేర్చుటకే క్రైస్తవుల ఆరాటం..పోరాటం. ఆయనే మా విమోచకుడు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామములతో వర్ణిస్తూ వ్రాసే బాగ్యాన్ని మాకు కలిగిస్తున్న 'దేవునికి స్తోత్రము'. ఇలా క్రైస్తవేతరులకు సువార్తలా, క్రైస్తవులకు ఓ పాఠంలా ఉన్న రచనలు ఇప్పటి వరకు రాష్ట్రంలో మరే పేపర్లోను చూడలేదని పాఠకులైన మీరంటున్నప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తుంటాం. ఈ రచనల్లో క్రైస్తవేత్తరులకు సంబంధించిన గ్రంథాల, వారి విశ్వాశాల జోలికి గాని వెళ్లకుండుట ఓ ప్రత్యేకతన్నది మీరిస్తున్న కితాబే. రాబోవు దినాల్లోను ఇలా మరిన్ని రచనలు చేసేట్లు మా కొరకు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. 7 వ, సంవత్సరంలో 'క్రైస్తవనాడు'ను ప్రవేశింపజేసిన 'దేవునికి స్తోత్రము'.**

**ఎల్లవేళల్లో మన దేవుడు మహిమ**
**పొందపాత్రుడు**
**7వ, సంవత్సరంలో ప్రవేశించిన**
**'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు**

**డేవిడ్ మెమోరియల్ బాప్టిస్టు సంఘం**
**నాగులాపల్లి, అనకాపల్లి.**



'క్రైస్తవనాడు' పేపరు వలన అనేక మందికి దేవుని సువార్త అందుతుంది. అందువలన అన్యజనులలో క్రీస్తు అద్భుత కార్యములు జరిగి, ఆ సాక్ష్యముల వలన దేవుని యందు విశ్వాసముంచుతారు. 'క్రైస్తవనాడు' పేపరు 6సం॥లు పూర్తి చేసుకొని 7వ సం॥లో అడుగిడుతున్న సందర్భాన ఇంకా అనేకమంది జీవితాలలో వెలుగునింపాలని, దేవుని ఆశీర్వాదము ఎల్లవేళల సంపాదకుని కుటుంబానికి ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాను.



**పాస్టర్ టి. వి. భాస్కర్ రావు**
Director & Chairman
Tribal Gospel Development & Welfare Association
**బవులవాడ, అనకాపల్లి.**



'క్రైస్తవనాడు' 7వ సం॥లో ప్రవేశిస్తున్న శుభసందర్భంలో... గతంలో ఏ విధంగా అనేకుల జీవితాల్లో వెలుగును పంచిందో ఆ విధంగానే ఇకముందు కూడా సత్యసంబంధ క్రైస్తవ పేపరుగా దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం. ఎడిటర్ గారికి, స్టాఫ్‌కి అభినందనలు తెలుపుతూ ప్రార్థించు చున్నాము.

**పాస్టర్ చంద్రశేఖర్** అగనంపూడి, విశాఖపట్నం.


## శుభాకాంక్షలు

**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు అభినందనలు.**



**డా. దిలీప్‌కుమార్ & ఫ్యామిలీ**
**జి.సిగడాం, శ్రీకాకుళం**

# మురళీ గారు... మాకెంతో సహకారులు : ఎడిటర్



అవును, వినయ్ ప్రింటర్స్ అధినేత మురళీగారు చేస్తున్న సహకారాన్ని మేము అంతా ఇంతా అని చెప్పలేం. 'క్రైస్తవనాడు' పేపరు పాఠకులకు సక్రమంగా అందుటకు ఓ కారణం ఆయనే అని చెప్పేందుకు మాకెటువంటి సంకోచం లేదు. మేము డబ్బిచ్చినా, ఇవ్వకున్నా ఆయన మాత్రం 'క్రైస్తవనాడు' పేపరును ప్రింటింగ్ చేసి ఇస్తూనే ఉన్నారు. ఈయన్ని 'క్రైస్తవనాడు' రెండో పేపరు నుంచే పరిచయం చేసారు సీనియర్ జర్నలిస్ట్ తోట ప్రభాకర్ (లేటు)గారు. అప్పటి నుంచి మురళి గారితో మా అనుబంధం కొనసాగుతూనే ఉంది. ఇది కడవరకూ సాగాలనే మా ప్రార్థన. అలాగే అప్పట్నుంచి ఇప్పటివరకే కాదు గాని కడవరకు మురళీ గారిని గురించి, వారి సంస్థను గురించి వారి అనుయాయులను గురించి మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటూనే ఉన్నాం. ప్రభువు కృప ఇందుకు కారణమైంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. –ఎడిటర్

డా.పి.జె.స్టీఫెన్ పాల్, సిస్టర్ శైలా పాల్‌ల ఆధ్వర్యంలో...

# ప్రేయర్ టవర్ ప్రారంభం



డా.పి.జె.స్టీఫెన్ పాల్, సిస్టర్ శైలా పాల్

మరనాత విశ్వాస సమాజ వ్యవస్థాపకులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి, యూపిఎఫ్, హైద్రాబాద్ వ్యవస్థాపకులు డా.జాయ్ చెరియన్‌ల ద్వారా ప్రేయర్ టవర్ ప్రారంభమైంది. హైద్రాబాద్, విశాఖలోగల ప్రముఖ క్రైస్తవనాయకులన్పించు కుంటున్న వారూ ఈ వేడుకలో పాల్గొన్నారు. విన్సెంట్ జకర్యా కార్యక్రమాన్ని ఆద్యంతం నడిపారు. వక్తలు డా.స్టీఫెన్ పాల్ దంపతులను కొనియాడారు. వారి



సేవ బహుగా ఫలించాలని దీవించారు. డా.స్టీఫెన్ పాల్ తల్లిదండ్రులు వేదికపై సన్మానించబడ్డారు. అలాగే ఆహ్వానించబడిన పెద్దలను కూడా డా.స్టీఫెన్ పాల్, శైలా పాల్ దంపతులు శాలువ కప్పి సన్మానించారు. ఇప్పటి వరకు డా.పి.జె.స్టీఫెన్ పాల్ స్థానికంగా అక్కడే ఉన్న సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో ఆరాధనలు జరిగించేవారు. దానికి కాసింత దూరంలోనే ప్రేయర్ టవర్‌ను విశ్వాసులకు అందుబాటులోనికి తెచ్చారాదంపతులు. ఈ టవర్‌లోనే పి.జె.స్టీఫెన్ పాల్ మినిస్ట్రీకి సంబంధించిన పుస్తకాలు, డి.వి.డీలు లభిస్తున్నాయి. వక్తలు ఆశీర్వదించినట్లు రాబోయే రోజుల్లో ఈ ప్రేయర్ టవర్ ఇంకెంతలా అభివృద్ధి చెందనుందో వేచి చూడాల్సిందే!



# రెవ. డా. ఎం. పీటర్సన్ లూక్ గారి దర్శనం... భావి తరాలకు దిశానిర్దేశం!



**LATE. REV. DR. M. PETERSON LUKE**
Founder M.S., M.T., PhD (USA)

కొందరి సేవే తరాల పాటు ఉంటుంది. కొందరి ఆచరణే భావితరాలను సుసంపన్నం చేస్తుంది. కొందరి క్రమమే అనేకులను సక్రమమార్గన నడిపిస్తుంది. కొందరి నడిపింపే భావి తరాలకు బంగారు బాటలేస్తుంది. ఆ కొందరిలో ఒకరే రెవ.డా. ఎం. పీటర్సన్ లూక్ గారనుటలో సందేహం లేదు. దశాబ్ధాల నాడు ఆయన దర్శనం సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ఇంతింతై.... అన్నట్లు నేడెంతగానో విరాజిల్లుతోంది. రాష్ట్రాలు దాటింది. ప్రభుత్వాది నేతలను ఆకట్టుకుంది.. ఆకర్షించింది. అందుకు సాదృశ్యంగానే విశాఖ నర్సింగ్ కళాశాలలకే వన్నెతెచ్చేదిగా తయారవనుంది 'వాగ్దాన భూమి (The Promised Land)' రెవ. డా.ఎం. పీటర్సన్ లూక్ గారి ఆలోచన నేడింతగా ఫలించుట దేవుని తోడ్పాటేనంటారు వారినెరిగినవారు. అందుకు అనుగుణంగానే ఆయన బిడ్డలు దైవభక్తి, దేశభక్తి కలిగి అనూహ్యరీతిన సంస్థను అభివృద్ధి పథంలో నడిపించారు. తద్వారా విశాఖలోనే 'వాగ్దానభూమి'లో కలికితురాయిలుగా వెలవనున్నాయి లూక్స్ విద్యానిలయాలు. అందు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు చర్చిని నిర్మించబూనుకొనుట వారి దైవభక్తిని చాటుతుంది. ఇంతటి లోకాశీర్వాదాలకు కారణం... రెవ. డా.ఎం. పీటర్సన్ లూక్ దంపతులు.. వారి ఆలోచనలు, ఆచరణలే తరాల సంపదైంది! అదీ దోచుకెళ్ల శక్యంగాని, వాటాలడగలేని విద్యా సంపదగా మారిన వైనం ఎందరికో అనుసరణీయం.. ఆచరణీయం! ఇది వారిని ఎరిగినవారెందరో ఇస్తున్న సాక్ష్యం.

చేసిన సేవకు సాక్ష్యంగా రెవ. డా. పీటర్సన్ లూక్ గారందుకున్న అనేక రివార్డులు, అవార్డుల్లో మచ్చుకు కొన్ని .... **'విజయశ్రీ'** (హైద్రాబాద్), **'రాజీవ్ రత్న'** (న్యూ ఢిల్లీ) మరియు **'గ్లోరీ ఆఫ్ ఇండియా గోల్డ్ మెడల్'** (యు.ఎస్.ఎ).

## విద్యతోబాటు ఆధ్యాత్మికంగా భావితరాలకు బంగారుబాట వేయనున్న.. 'వాగ్దాన భూమి'!




**'వాగ్దాన భూమి'లో అందుబాటులోకి...**

- ప్రార్థనా మందిరము
- బైబిల్ కాలేజి
- హాస్పటల్
- నర్సింగ్ కాలేజి
- ఇంగ్లీష్ మీడియం స్కూల్
- జూనియర్ కాలేజీ
- పారా మెడికల్ కాలేజి

మీడియా సెంటర్లో రానున్నవి...

- ఆడియో స్టూడియో
- వీడియో స్టూడియో
- ప్రింటింగ్ ప్రెస్
- టి.వి. ఛానల్.


నర్సింగ్ విద్యార్థులకు
దేశ విదేశాల్లో సేవలందిస్తున్న నర్సి

# సెయింట్ లూక్స్ న

# St. Luke's MI

" దేవుని యందలి భయభక్తులు కలిగిన దార్శనికుడు రెవ. డా. ఎం. పీటర్సన్ లూక్
ప్రాణై ... మహా వృక్షమై శాఖోప-శాఖలుగా విస్త

- St. Luke's School of Nursing (Female)
- St. Luke's College of Nursing (Female)
- St. Luke's MPHW(F) Training Center (Female)
- Smt. Vijaya Luke College of Nursing (Male & Female)
- St. Luke's International Nursing Solutions

మూడు తరాలు దేవుని సేవలో మమేకమైయున్న జీసస్ కాల్స్ ( చెన్నై
కుమారుడు డా. పాల్ దినకరన్ గారి ప్రార్థనతో ప్రారంభమై


## శంఖుస్థాపన చిత్రాలు...



ప్రారంభోత్సవానికి 'వాగ్దాన భూమి' సిద్ధమైన వేళ...



డా. పాల్ దినకర
సెయింట్ లూక్




బ్రదరన్ మిషన్ చర్చ్ వ్యవస్థాపకులు
రెవ.కె. ప్రశాంత్ కుమార్ దంపతులు



తొలిపలుకులతో ఆహ్వానం
కరస్పాండె

# పరమపదసోపానం...

## ంగ్ విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన

# ర్సింగ్ కళాశాల

Transition : Starting life afresh with zeal and dedication - Students at the Capping Ceremony





Hon'ble dignitaries at the Capping Ceremony



'Padmasri' Koneru Rama Krishna Rao




Chief Commissioner of Income Tax Sri Narasimhappa, IRS, honoring Bro. Anil Kumar, noted international evangelist

## INORITY EDUCATIONAL SOCIETY

*Build your career as you rebuild others' lives!*

క్ గారు మరియు వారి శ్రీమతి విజయ లూక్ గారు విత్తిన విత్తనం మొక్కై..
ఫలించిందన్నదానికి ప్రత్యక్ష సాక్ష్యాలే ఇవి!"



International visiting faculty at Luke's College

24 Years of Nursing Excellence 1988 2012
Lukes
GOD'S OWN PEOPLE






Dr. Susheela Reddy, Director : Anand Sheel, Hyd.




Sri Y. Chandra Mouli, Rev. N. Paul Ratnam, Smt. Kusuma Kumari and Golla Jaya Prakash Babu, C.A.T. Standing Council Member, Govt. of India



Broucher releasing by Smt. Galla Aruna Kumari Hon'ble Minister, Govt. of A.P.



Christmas Celebration at the College

) వ్యవస్థాపకులు దివంగత డా. డి.జి.యస్. దినకరన్ గారి
ష్టిన 'వాగ్దాన భూమి' (The Promised Land).



న్ గార్కి ఆహ్వానం పలుకుతున్న
్ డైరెక్టర్ ప్రసాద్ మౌళి గారు



వేదికపై ఆహూతులు




డా. డి.జి.ఎస్. దినకరన్ గార్కి ఎంతో ఇష్టమైన పాట పాడిన ప్రముఖ సువార్త గాయకులు మరియు రెవ. డా. పీటర్సన్ లూక్ గారి చిన్న కుమారుడైన బ్రదర్ ఆశీర్వాద్ లూక్ గారు



పలుకుతున్న విజయా లూక్ నర్సింగ్ కళాశాల
ంట్ శ్రీమతి మమతా ప్రసాద్ గారు



డా.పాల్ దినకరన్ దంపతులను సన్మానిస్తున్న లూక్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ శ్రీమతి విజయా లూక్ గారు



డా.పాల్ దినకరన్ గారిచే క్యాంపస్ 'మూలరాయి' ఆవిష్కరణ




# *Hearty Congratulations*

Dear Christavanaadu Team,

Hearty congratulations to Christavanaadu, 'one of the reliable Christian News Letters' for entering into the successful 7th year of publishing the Spiritual & Social news. In our democratic India we are blessed with the freedom to speech & write. This freedom is quite often been misused; however this freedom is well used by some of the print media. One of them is Christavanaadu a 'Telugu Fortnightly edition' which is serving the people in several parts of India by providing both spiritual and Community information. Their efforts of publishing the 'Truth' are highly remarkable, since it is many times quite a challenge to bring forth the hidden truths. Their efforts in publishing the matters of Doctrine, Ethics, Politics, Diplomacy and Social awareness through the News Letter is commendable. Their long term plans to publish reliable information for generations is seen by the participation of Editor Y.Kanaka Raju's children who are publishing useful theoretical & logical information. It is evident that a family that has a great ambition in helping society can only commit for such a challenging task. May our Lord continue to bless the efforts of Y. Kanaka Raju and family who have committed their lives to serve nation through print media, long live 'Christavanaadu.' May it continue to provide knowledge and social awareness to those who really love to learn and concerned about the world around.

Director, **M. Samuel Raju**
Viskha Valley Bible College.

**John Dean Muppidi**
Skinner's Garden Bible School
Visakha Valley Bible College

**CHURCH OF CHRIST Andhra Pradesh, INDIA**

**బ్రదర్ అనిల్ కుమార్ వర్షాన్ని ఆపారా? దీనిపై మీడియాలో వచ్చిన వార్తలపైన మరియు ఇలాంటి అనేక చిత్రవిచిత్ర సంఘటనలపై బైబిలును బట్టి బ్రదర్ వైకెయార్ విశ్లేషణాపూర్వక వరుస కథనాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో... చదవండి! బైబిలును మాత్రమే నమ్మండి.**

# సాతాను తంత్రాలు - వాక్యానుసార విరుగుళ్ళు



బ్రదర్ **ఎస్.ఆర్.తిరుగుళ్ల**, క్రీస్తు సంఘం, చీపురుపల్లి.

| సాతాను యొక్క నామము(పేరు) | లక్ష్యము / గురి | వాడుచున్న ఆయుధములు | ఉద్దేశ్యము | పాతనిబంధనలో ఒక ఉదాహరణ | సాతాను తంత్రమును ఓడించుటకు దేవుడు మనకిచ్చు ఆయుధము |
|---|---|---|---|---|---|
| మోసగాడు<br>యోహాను 8:44<br>అపో.కా. 3:1-7<br>2 కొరింథీ 11:3<br>2 యోహాను 7<br>ప్రకటన 12:9 | మేధస్సు | అబద్ధములు<br>అనుమానములు | దైవ వాక్కును పెడచెవిని పెట్టునట్లును, దేవుని ప్రేమను అనుమానించునట్లును చేయుట | హవ్వ<br>(ఆ.కాం. 3:1-7) | జీవముగల దేవుని వాక్కు అను రెండంచుల ఖడ్గము<br>(మత్తయి 4:3-10) |
| వినాశకుడు<br>లూకా 22:31<br>1 పేతురు 5:8<br>ప్రకటన 9:11<br>యోబు 1, 2,అ॥ | శరీరము / కుటుంబము | అనారోగ్యములు /శ్రమలు | శరీరమును బాధించి, కుటుంబమును ఛిన్నా భిన్నము చేసి భక్తిలో దిగజారునట్లు చేయుట | యోబు<br>(యోబు 1,2 అ॥) | అన్ని సమయములందును అన్ని పరిస్థితులలోను సరిపడు దేవుని కృప<br>(2 కొరింథి 12: 7-10) |
| ఈ లోకాధికారి<br>యోహాను 12:31; 14:30<br>1 తిమోతి 3:6-7<br>సామెతలు 16:18<br>1 యోహాను 5:19 | చిత్తము / మనస్సు | అహంభావము, గర్వము | దేవుని చిత్తము కంటె స్వచిత్తమును ఎక్కువగా ప్రేమించునట్లు చేయుట | దావీదు<br>(1 దినవృ. 21: 1-19) | పరిశుద్ధాత్మ కలిగించు దీనత్వము, సాత్వీకము, విధేయత<br>(పేతురు 5:5-6<br>2 కొరింథీ 7:1) |
| అపవాది<br>2 కొరింథీ 2:10-11, 7:10<br>ప్రకటన 12:10<br>జకర్యా 3 అ॥ | హృదయము / మనస్సాక్షి | అపవాదులు, నిందలు, అవమానములు, నిందారోపణ | తనకు తాను కించపరచుకొనునట్లు ఆత్మన్యూనత లోనికి నడిపించి భక్తి పట్ల విముఖత, ఏవగింపు కలిగించుట | ప్రధాన యాజకుడైన యెహోషువ<br>(జకర్యా 3 అ॥) | మన పక్షముగా తండ్రి యొద్ద విజ్ఞాపనచేయు ఉత్తరవాది<br>(1 యోహాను 2:1-2) |

ఆయన 'సత్యము' తరతరములుండును. కీర్తన 100:5  యెహోవా, నీవు నిత్యము సింహాసనాసీనుడవు 'నీ నామస్మరణ' తరతరములుండును. కీర్తన 102:12

# 137 ఏళ్ల క్రితం 'శాన్ ఫోర్డ్' దంపతుల కల సాకారమై 'ఆంధ్రా బాప్టిస్టు చర్చి' రూపాన భీమునిపట్నంలో సముద్రతీరాన నిలిచిందిలా...!



Dr. Rev. R.Sanford, M.A.D.D.

**1875 - 1885 Pioneer Missionaries and Founders of Andhra Baptist Church**


Foundation : 25-12-1884
Inauguration : 14-09-1887

Estd : 12-3-1876



Mrs. L.M. Sanford







మూడువైపుల నుంచి చర్చి ఫొటోలు

JC Designs 9393121588



**Rev. P N Syam Babu**
Pastor



**Sri P. Sunder Singh**
President



**Smt. H. Sarojini Sunny Babu**
Vice - President



**Sri Y. Nathaniel**
Deacon Board Chairman



**Sri S. Kesava Rao**
Secretary



**Sri R. Eluzai**
Joint Secretary



**Sri. T. Deva Raju**
Treasurer



**Sri N. Ravi Kumar**
Joint Treasurer

మిషనరీలంటే ఈ చర్చి నిర్మాణికులైన 'శాన్‌ఫోర్డ్' దంపతుల్లా ఉండాలి. అనేకులు మాదిరిగా ఇటువంటి వారి సేవల్నే తీసుకోవాలి. ఈ దేశానికి వచ్చిన మిషనరీలెందరో చర్చిల రూపాన శతాబ్దాల క్రిందటే అత్యద్భుతమైన నిర్మాణాలను గావించారు. అట్టి నిర్మాణికుల్లో ఒకరు 'శాన్‌ఫోర్డ్' దంపతులు. మన ముత్తాతకు తాత పేరేంటంటే చెప్పుట బహుకష్టం. కాని ఎప్పటి తరానికో చెందిన 'శాన్‌ఫోర్డ్' దంపతుల పేర్లు మాత్రం ఇప్పటి తరమైన ఈ సంఘస్థుల నోళ్లలో నిత్యం నానుతుంటాయి. అలాగే వారి చిత్ర పటాలు చర్చిలో ప్రతిరోజు కనువిందు చేస్తుంటాయి. వారు ఈ సంఘస్థులలో ఎవరికీ బంధువులు కారు.. సంబంధాలు లేనివారు. కాని క్రీస్తు రక్తాన్ని బట్టి రక్త సంబంధికులైనారు. వారు కెనడా దేశం నుంచి మనదేశానికి అందునా భీముని పట్నానికి చేరుటే ఈ చర్చి చరిత్రకు కారణమైంది. వారు నిర్మించిన చర్చే నేడు చరిత్రకు దర్పణం పడుతుంది. ఆనాడు కేవలం నలుగురితో ప్రారంభమైందన్నది పూర్వచరిత్ర. నేడు వందలాది కుటుంబాలకు ఆదరణగా మారింది. నలుగురికి ఇంత పెద్ద చర్చా? అన్న అవహేళనలు... క్రీస్తు ఆశ్చర్యకార్యాలముందు దిగదుడుపు అవకమానవన్న భవిష్యత్ దర్శనం కలిగున్న దంపతులు కాబట్టే 'శాన్‌ఫోర్డ్' దంపతులను గురించి నేడు మనం మాట్లాడుతున్నాం. ఈ చర్చి ఉన్నంత కాలం మాట్లాడాల్సిందే! అదే దేవుడు వారికిచ్చిన ఆశీర్వాదం. నిబద్ధతతో దేవుని సేవ జరిపే వారందరికీ అట్టి ఆశీర్వాదాలనే దేవుడివ్వగలరు. అందెట్టి పక్షపాతమూ ఆయనకు లేదు. అటువంటి మిషనరీలుగా నేడు మనమూ పనిచేయాలి. మిషనరీకి సరైన నిర్వచనం 'క్రైస్తవులే' చెప్పగలరన్నది నిరంతరం లోకానికి తెలిపేందుకు దేవుని కార్యాలు భయభక్తులతో చేయాలి. ఓ తరం చేయాలి మరోతరం దాన్ని కొనసాగించాలి. అలా సాగితే... మన ముత్తాతకు తాత పేరు కూడా చరిత్రలో లిఖించబడి ఉంటుంది. తద్వారా ముత్తాత, తాత దగ్గరనుంచి మన తాత వరకు అందరి పేర్లూ చెప్పగలం. అందుక్కారణం అవి చరిత్రలో గ్రంథస్థమై ఉంటాయి కాబట్టి. నాడున్న మిషనరీలు అలా చేసారు కాబట్టే 137 ఏండ్ల చరిత్రగల ఇలాంటి చర్చిలెన్నింటినో నేడు మనం చూడగలుగుతున్నాం. అట్టి సంఘాల్లోనున్న అప్పటి వారెందరో దేవుని కొరకు అంతలా జీవించారు కాబట్టే, నేడు వారి వారి కుటుంబీకులు 'లోకంలో' ఇంతలా ఆశీర్వాదకరంగా కన్పడుతున్నారని చెప్పుకుంటున్నారు. అందు అనేకులు ఉన్నత చదువులతో ఉద్యోగాదుల్లో నియమించబడి క్రీస్తుకు సాక్షులైనారు. మరి ఇప్పటి తరం వారు దాన్నే మాదిరిగా తీసుకోవాలి. వీరూ అలానే చేయాలి. వీరి కుటుంబాల ప్రస్తావనా చరిత్రపుటలో ఓ వచనంగానైనా లిఖించబడాలి. అలా క్రైస్తవులందరూ ఉండాలన్నదే దేవుని ఉద్దేశ్యమని బైబిలు పండితులు ఘంటాపథంగా చెబుతుంటారు. గత చరిత్ర ఎంత వైభవమో భవిష్యత్తూ అంతకు మించి ఉండేట్లు ప్రణాళికలు ఇప్పటినుంచే వేయాలి. భీమిలి బాప్టిస్టు సంఘస్థులు అందుకు సమర్థులేనంటున్నారు. అందుకు సాదృశ్యంగానే ఈ సెప్టెంబర్ 14,15,16న సభలను జరుపనున్నారు భీమిలి ఆంధ్రా బాప్టిస్టు సంఘస్థులు. అందరూ ఆహ్వానితులేనంటూ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నారు.

**126th ANNIVERSARY CELEBRATIONS**

**2012 September 14,15 & 16**

**126వ, సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా 2012 సెప్టెంబర్ 14,15,16 తేదీల్లో వేడుకలు జరగనున్నాయి**

**126 సంవత్సరంలో ప్రవేశిస్తూ ఆ విషయాలను 'క్రైస్తవనాడు'తో పంచుకున్న సంఘస్థులకు అభినందనలు - ఎడిటర్**

## ప్రార్థనల్లో ప్రసంగాలు!

# దేవునికే బోధలు చేస్తున్న ప్రార్థనా వీరులు!

ఈ జాఢ్యం ఎవరు మొదలుపెట్టారోగాని చాలా బలంగా పాకింది. ప్రార్థన అనేసరికి ఇక దేవునికి భయం మొదలైయ్యే విధాన భయంకరంగా ప్రార్థనలు చేస్తారు. దేవుడు ఎంతో శ్రమపడి కొన్ని వందల యేండ్లుగా వ్రాయించి, భద్రపరచి మన చేతికి బైబిల్ రూపంలో ఇస్తే... ఆ బైబిల్లో ఉన్న మాటలను దేవునికే గుర్తుచేస్తూ ఖండితంగా ప్రార్థనలు జరిగిస్తారు. ప్రార్థన చేయించుకుంటున్నవారు ఎలాంటివారో పూర్తిగా తెలుసుకోకుండా అబ్రహాము, దావీదును దీవించినట్లు సమృద్ధిగా దీవించమంటూ ఆర్డర్లు వేసేస్తుంటారు. ఇది ఎంత దౌర్భాగ్యం. అబ్రహాము దావీదులు జీవించిన జీవితం ప్రార్ధనలు చేయించుకుంటున్నవారు జీవించారా లేదా అని కనీసం ఆలోచించరు. వీరేం ప్రార్ధనావీరులు? వీరికి దేవుడు అర్ధమయ్యారా? మనకు రక్షణ యేసుక్రీస్తు ద్వారా వచ్చింది కదా. యేసుక్రీస్తు జీవించినట్లు వీరూ జీవించేట్లు అనుగ్రహించు ప్రభువా అని చేయెచ్చుకదా! చేయరు. ఎందుకంటే యేసుక్రీస్తు తన జీవితంలో ఎప్పుడూ ధనవంతుడిగా గాని, ఈలోక రాజుగా గాని చలామణీ కాలేదు. అయ్యేందుకు ప్రయత్నించనూలేదు. మన నిమిత్తం అనేక శ్రమలను, బాధలను అనుభవించారు. ఒకవేళ అలా చేస్తే వారు వీరికి చేయి తడపరన్న భయం. ఇది దేవునికి అనుకూలమైనదికాదు. దేవుని ద్వారా నడిపింపబడినవారు ఒక్కొక్కరు ఒక్కోలా బ్రతికారు. దేవుడు కూడా అదే కోరుకుంటారు. ఒకరిని అనుకరించే వారిని దేవుడు ఉపేక్షించరు. అలాంటప్పుడు వీరు చేస్తున్న ప్రార్ధనలు ఇంకేం నెరవేరుతాయి. ఒకసారి ఆలోచించండి. దేవునిలో ఎవరి జీవితాలు వారివి. ఎవరికి వారే ప్రత్యేకులు. ఆ జీవితంలో ఎదుగుటకు సహాయమడగాలే గాని ఇలా ఒకరితో పోల్చుకుంటూ మేము అలానే అయిపోవాలని ప్రార్థనలు చేయుట దేవునికి వ్యతిరేకం. ఒకవేళ చేసినా అలా అవరు సరికదా ఉన్నవాటిని దేవుడు తీసేస్తారు. ఇది గుర్తించి ఇకనైనా ఈ జాఢ్యాన్ని వీడాలని కోరుకుంటూ.... - *ప్రేమతో వై.ఎల్. రవిరాజు*

# శుభాకాంక్షలు

ఆరో వసంతాన అడుగిడి – అదరక బెదరక
ఆత్మపలుకులు పలుకుచు – అలయక సొలయక
వార్తా వాహిణిలా ప్రవహించు – ఎదురు లేదిక నీకు
ఆరు నూరైనా – నూరు ఆరైనా – ముంగిట్లో – ప్రభువాక్య
మందింప మాసానికి రెండుమార్లు తలుపుతట్టి – పాఠకుల
మనసు రంజింప జేయుచు – ప్రగతి పథాన
రయ్‌రయ్ మని ఎగిరిపో!
ప్రభుని వార్త జాట – వెరవకనడయాడు
నీకు నా హార్థిక శుభాకాంక్షలు.
దొంగ బోధకుల భరతం పట్టే – అసలు సిసలైన
నిర్భయ – వార్తా ప్రచార దీపికా! – సాటిరారు నీకెవ్వరు!
సమగ్ర నిజవార్తా సంచనాల పుట్ట – సకల వార్తా
ప్రచారాల దిట్ట – సకల వార్తా ప్రచారాల దిట్ట ఒట్టి
మాటలు కావివి గట్టి ఆధ్యాత్మిక సవార్తా ప్రచారాల దిట్ట..
ఒట్టి మాటలు కావివి – గట్టి మాటలే అవి.
పట్టి పట్టి – చదువు ఈనాడు. 'క్రైస్తవనాడు'.



**శ్రీమతి వివేకవతి జో.**
**విజయనగరం**

# హార్థిక శుభాకాంక్షలు





**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు ఆశీస్సులు శుభాకాంక్షలు**

రెవ. ఎ. ప్రమోద్ కుమార్ దంపతులు, సి.యస్.ఐ., మేడిచెర్ల, హైద్రాబాద్.

### ఎందుకు?!

**ఈ లోకాన నీ లాంటివారు ఏడుగురుంటారంటోంది లోకం. అది శాస్త్రీయంగా నిరూపించబడలేదు. నీ లాంటి రూపం, నీ లాంటి స్వరం ఈ లోకాన ఇంకెవ్వరికీ ఉండదు. ఉన్నట్లు దాఖలాలు లేవు. ఎవరికి వారే ఓ ప్రత్యేకం. ఈ లోకాన్ని వీడితే ఆ స్వరాన్ని గాని ఆ రూపాన్ని గాని సజీవంగా ఎవరూ వినలేరు. చూడలేరు. ఎందుకు?**

*(రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో...)*

గమనిక : ఆగస్టు 1-15 'క్రైస్తవనాడు' పేపర్లో మధ్య పేజీల్లో ఇచ్చిన క్రైస్తవనాడు ముఖ చిత్రాల్లో చివరి ముఖచిత్రం సాంకేతిక కారణాలవల్ల మారింది. పాఠకులు గమనించుకోమనవి -ఎడిటర్

# కుమార్‌బాబుకు అభినందనలు!



ఎం.ఎస్. కుమార్ బాబు

**విశాఖ :** ట్రినిటి లూథరన్ చర్చి ట్రెజరర్‌గా విశేష సేవలందించి, ట్రెజరర్ రెండు సంవత్సరాల టర్మ్ దిగ్విజయంగా ముగించుకున్న ఎం.ఎస్. కుమార్ బాబుకు ట్రినిటి లూథరన్ చర్చి పెద్దలు, సంఘస్థులు హృదయపూర్వకంగా వీడ్కోలు చెప్పారు. సంఘస్తులేగాక మరనేకమంది అభినందనలతో ముంచెత్తారు. ఆయన హయాంలో సంఘం నూతన పోకడలను చూపింది. ప్రతి సత్కార్యంలోను కుమార్ బాబు చొరవచూపుట వల్ల సంఘం మరింత అభివృద్ధికి నోచుకుంది. కుమార్‌బాబు అందరికీ అందుబాటులో ఉంటూ అవకాశమున్నంతమట్టుకు అందర్నీ ప్రోత్సహించేవారని ఎందరో ఆయన్ను గురించి సాక్ష్యమిస్తుంటారు. నెలకు పది, పదిహేను వేల రూపాయల వరకు ఎందరో పేదవిద్యార్థులకు సహాయమందించారు. సంఘ ఛైర్మన్ పి. రమేష్‌బాబు ట్రెజరర్ కుమార్ బాబులు సంఘం తరపున ఆయా కార్యక్రమాలను బలోపేతం చేసేవారని అనేకులు సాక్ష్యమిస్తుంటారు. లబ్ధిపొందిన విద్యార్థుల తలిదండ్రులు ఈ విషయంలో వారికి, సంఘానికి సంతోషంతో కృతజ్ఞతలు చెబుతుంటారు. అలాంటి తండ్రుల్లో ఓ తండ్రి విశాఖ కెజిహెచ్ దరి జోళ్ల వ్యాపారం చేస్తున్న దేవసహాయం. ఆయన ఛైర్మన్ పి. రమేష్‌బాబు, ట్రెజరర్ కుమార్ బాబులను గూర్చి మరియు వారనేకులకు అందిస్తున్న సహాయ సహకారాలను గూర్చి అందరికీ చెబుతూనే ఉంటారు.



పి. రమేష్‌బాబు



బ్రదర్ దేవసహాయం

క్రీస్తు సంఘస్థులు మరియు పి.డి. సుందర్రావు అనుచరుల ధాటికి తట్టుకోలేక

## పారిపోయిన ప్రొఫెసర్ ఎఫ్రాయిమ్?

**అనుసరించిన అవకాశవాది ప్రభుకుమార్!**

**వారికి సహకరిస్తున్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎం.జి. సుందర్ రాజు?**

**ప్రకటన గ్రంథంపై గందరగోళంగా జరిగిన డిబేట్‌లో ఓడిపోయిన**


## ప్రొ. డా. కె. రాజు (విశాఖపట్నం)?

**గెలిచిన పురుషోత్తం (గుంటూరు)?**

**విశాఖలో జరిగిన పై రెండింటికి సంబంధించిన వివరాలు స్థలాభావం వల్ల ఈ పేపర్లో ఇవ్వలేకపోతున్నాం! తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లో ఆయా వివరాలు, వాటిపై వారు ఖండనలు ఇస్తే వాటినీ కలిపి ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. - ఎడిటర్**



**ప్రతియేటా క్రిస్మస్ చేయుటయేగాక ఎందరికో సహకారులైన కిరణ్ క్రిష్ణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ కృష్ణప్రసాద్ గార్కి ఈ ప్రత్యేక సందర్భంలో కృతజ్ఞతలు చెబుతున్నాం. వారిని గూర్చి వారి సంస్థలను గూర్చి 'క్రైస్తవనాడు' ఫ్యామిలీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటూనే ఉంది.**




*Congratulations & Best wishes on the joyful occassion of Successful compleation of six years selfless service in the service of Lord Jesus Christ*



*P. Sunder Singh*
*President*
*A.B. Church,*
*Bheemunipatnam*

**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు.**



**కె. సునీల్ కుమార్ & ఫ్యామిలీ**
సంగారెడ్డి, మెదక్ జిల్లా

**సొమ్ము విదేశీయుల్ది.. సోకు ఈ వెర్రిబోధకుల్ది! నమ్మబుద్ధి కావట్లేదా? అయితే చదవండి...**

# విదేశీ సొమ్ములతో వెర్రిబోధలు!

- ❑ విదేశీ వెర్రోళ్లు ఏం చెబితే అదే రైటు!
- ❑ అందుక్కారణం..? కేవలం వారిచ్చేడబ్బు!
- ❑ వాళ్లే డబ్బివ్వకపోతే?
- ❑ ఇక్కడ వీళ్ల ఖేల్ ఖతం... దుకాణం బంద్!

➤ ఓ విదేశీ వెర్రోడికి సంఘారాధనలో వాయిద్యాలుండొచ్చనిపిస్తుంది. వాడిచ్చిన సొమ్ము ఇక్కడ అనేకులచే ఆ పని చేయిస్తోంది.

➤ ఇంకొకడికి వాయిద్యాలుండరాదనిపిస్తుంది. వాడిచ్చిన సొమ్ము ఇక్కడ అనేకులచే ఆ పని చేయిస్తోంది.

➤ అనాథలను పోషించాలని, పిల్లలను చదివించాలని, విధవరాండ్రను ఆధరించాలని బైబిలు చెబుతుందని నమ్మి ఇక్కడి వాళ్లకి సహకారమందించాలని పిస్తుందొకడికి. దాన్ని ఆసరాగా చేసుకుని వాడిదగ్గర దొరికినకాడికి దొరికినంత దోచుకుని ఆస్తులు పోగేసుకుంటారనేకులు ఇక్కడ. తద్వారా వారి కుటుంబం యావత్తూ విలాసవంతమైన భవనాలు, కార్లలో తిరుగుతుంటారు. అనాథలకివ్వబడిన సొమ్ముకి కన్నం వేస్తున్నామన్న కనీస ఇంగితం కూడా వీరికుండదు. పనికిమాలిన దర్పం మాత్రం ఒలక బోస్తుంటారిక్కడ.

➤ మరొకడికి తర్జుమాల్లో పేరు మార్పు తప్పనిపిస్తుంది. ఇక్కడ అనేకులచే ఆ పని చేయిస్తుంది. అందువల్ల 'యేసుక్రీస్తు' అన్న పేరేతప్పు.. 'యెషువా మెస్సియా' అనే ఉండాలన్న వాదన చేస్తారు. సంఘాల్లో గలిబిలి సృష్టిస్తారు.

➤ ఇంకొకడికి ఆరాధన యూదుల ఆచారం ప్రకారం శనివారమనిపిస్తుంది. దాన్ని ఆచరించేస్తారు ఇక్కడ అనేకులు.

➤ ఒకడు పరిశుద్ధాత్మ వస్తే ఊగాలంటాడు. మరొకడు పడిపోవాలంటాడు. ఇక్కడనేకులు వీటిని ఆచరిస్తుంటారు.

➤ ఒకడు బంగారం ధరించరాదంటాడు. మరొకడు పర్వాలేదు ధరించొచ్చంటాడు. ఇక్కడెందరో దాన్ని పాటిస్తారు.

➤ ఒకడు ప్రార్థనే ముఖ్యమంటాడు. మరొకడు వాక్యమేనంటాడు. దీన్ని గుడ్డిగా అమలు పరుస్తుంటారు చాలామంది.

➤ స్త్రీలు మౌనం అంటాడొకడు. దాన్నీ ఎదురు ప్రశ్నించక ఆచరణలో చూపెడుతుంటారు. ఇక్కడి వారు.

ఇలా చెప్పుకుంటూ పోతుంటే ఇంకా కొన్ని కన్పడొచ్చు. ఇవన్నీ విదేశీ పిచ్చోళ్లు, వెర్రోళ్ల బుర్రల్లోంచి ఇక్కడికి వచ్చినవే. వారు చెప్పినవే. ఇక్కడ వారి 'సొమ్ములతో' సేవలు వెలగబెట్టేవారికి అవి శిరోధార్యం. వారిని ఇక్కడి వారు ఎదురు ప్రశ్నించలేరు. ప్రశ్నిస్తే వారు డబ్బులివ్వరు. వారు బబ్బివ్వకపోతే ఇక్కడ అట్టి సేవకుల జీవితాలు ధుర్భరమే అంటారు అలాంటి సేవలను పరిశీలించిన విశ్వాసులు.

అలాంటి వారెందరున్నారో.. వారి సేవలెలా ఉన్నాయో.. ఎలా ఉంటాయో అన్న సంగతి తెలియని వారూ ఉండొచ్చు. అట్టి వారికి తెలిపేందుకు ఆయా వెర్రిబోధకులు, వారి సేవా పరిచర్య వివరాలు ఇవ్వనున్నాం. బైబిలేం చెప్పిందో అందుకు విరుద్ధంగా వారెలా చేస్తున్నారో వివరిస్తాం. పాఠకులైన మీరందరూ పరీక్షించండి. అట్టి భ్రష్ట బోధకుల భరతం పట్టండి. శక్యమైతే వారిని మంచి మార్గానికి నడిపించండి. ఈ ప్రయత్నంలో మీరంతా పాలివారవాలని కోరుతున్నాం. పైన మీరు చదిన వెర్రి, భ్రష్ట బోధకుల సంగతిని మీబోటి పాఠకులే మాకు చేరవేస్తుంటారు. వారికి మా వందనాలు. మీరు చెప్పిన వాటిని మీ ఫొటోతోబాటే ప్రచురిస్తాం.. మీరనుమతిస్తే! ఏమంటారు? పాఠకులైన మీ స్పందనే మాకోబలం. దేవుని చిత్తాన్ని నెరవేర్చుటలో సహకారం.

## బోధ దేన్ని గురించి?


★ ఆయన సమస్తమైన దుర్ణీతినుండి మనలను విమోచించి, సత్క్రియలందాసక్తిగల ప్రజలను తన కోసరమై పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను. వీటినిగూర్చి బోధించుచు హెచ్చరించుచు సంపూర్ణాధికారముతో 'దుర్భోధ'ను ఖండించుచునుండుము. నిన్నెవనిని తృణీకరింపనీయకుము.

ఈ వాక్యమూ మాకో బలం. ఇట్టి వాక్యాలే మేమెందరో్ని హెచ్చరించుటకు అవకాశాలు కల్పిస్తున్నాయి. ఆ వాక్యాలను బట్టి మమ్మెవరు తృణీకరించలేరు. వాటికి వ్యతిరేకంగా మేముండలేదుగాబట్టి.

**7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు**



**సుభాష్**, మెదక్ జిల్లా



**అశోక్**, మెదక్ జిల్లా

7వ, సంవత్సరంలో
ప్రవేశింపజేసిన
'దేవునికి స్తోత్రము'


తొలినాళ్ల నుంచి 'క్రైస్తవనాడు'తో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు గలవారెందరో గలరు. అందు కొందర్ని ఇక్కడ ఇచ్చాం. మరికొందరి వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. 'క్రైస్తవనాడు' మరింత విస్తరించులాగున ప్రార్థించమనవి. - ఎడిటర్.



ఆచార్య ఆర్.ఆర్.కె. మూర్తి (లేటు) గారు | బ్రదర్ సతీష్ కుమార్ గారు | బ్రదర్ అనిలకుమార్‌గారు | పాస్టర్ సామ్యూల్ ఆర్. పట్టా గారు | డా.కె.ఎ.పాల్ గారు | డా. జాయ్ చెరియన్ గా



రెవ. జాన్ దేవదాస్ గారు | పాస్టర్ నోబుల్ నిర్మల్ కుమార్ గ | రెవ. జి. రాజేష్ బాబు గారు | ఎ. ఎ. ప్రమోద్ కుమార్ గారు



పాల్ దేవప్రియం గారు, ఆరాధన టి.వి. | నెహ్రూ ధైర్యం గారు, శుభవార్త టి.వి. | క్రిష్టోఫర్ బోడ గారు, బైబిల్ టి.వి. | జక్కుల బెనహర్ గారు, రక్షణ టి.వి. | బ్రదర్ జాకబ్ రాజు గారు, హైదరాబాద్ | రెవ.డా. రంగరాజు గారు, హిందూపురం, అనంతపురం. | పాస్టర్ మాదం బాస్కర్ గారు, కాజీపేట, కడప.



రెవ. డానియేల్ అబ్రహాము గారు, తిరుపతి | శ్రీ కాళహస్తి | కె. యేడుకొండల రెడ్డి గార, నెల్లూరు | దర్ కె. రత్నకుమార్ గారు, లకలూరిపేట, గుంటూరు. | బ్రదర్ సుందర్ గారు, గుంటూరు | స్పందన పత్రిక, గుణదల, విజయవాడ.

**లోకోక్తులు :** ➤ స్వేచ్ఛ మనసులో ఆవిర్భవిస్తుందే కానీ, సంకెళ్లు తెంచటం ద్వారా రాదు - బ్రహ్మకుమారీస్

➤ మోసంచేసి గెలవడం కంటే ఓటమిని అంగీకరించడం గౌరవదాయకమైన విషయం - అబ్రహాం లింకన్


## కె.ఎ.పాల్‌కు బెయిల్!



వందరోజులకు పైగా జైలు జీవితాన్ని గడిపిన కె.ఎ.పాల్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఇది అనేకుల జీవితాలు వారి సాధకబాధలను దగ్గర నుంచి చూసి తెలుసుకొనే అవకాశం కల్పించిందన్నారు. దేవుడే అందుకు అనుమతించాడని నమ్ముతున్నానన్నారు.


**లోకోక్తి:** ➤ ఓడిపోతామనే భయంతో అసలు ప్రయత్నమే చేయకపోవడంకన్నా ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు.
ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజుకు వారి కుటుంబానికి అభినందనలు






7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు.
సిహెచ్. షద్రక్, సంగారెడ్డి, మెదక్ జిల్లా.



7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హృదయపూర్వక ఆశీస్సులు, శుభాకాంక్షలు.



టి.డి.యస్.కుమార్
ప్రముఖ బాప్టిస్టు సంఘ నాయకులు,
యలమంచిలి, విశాఖ.

7వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు.



బాబురావు & ఫ్యామిలీ, విశాఖ స్టీల్ ప్లాంట్


### క్రీస్తు సేవా ముసుగులో జరుగుతున్న మోసాలపై 'క్రైస్తవనాడు' *'సత్యా' గ్రహం!*

# మోసపు సాక్ష్యాలతో క్రైస్తవలోకాన్ని 'బురిడీ' కొట్టిస్తున్న 'పరవస్తు'?!

గత 'క్రైస్తవనాడు'ల్లో పై విధమైన ప్రకటన వెలువడిందో లేదో రాష్ట్ర వ్యాప్తంగా అది అనేక చర్చలకు దారి తీసింది. ఎందరో 'క్రైస్తవనాడు' ఏం రాయనుందో అని ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. 'క్రైస్తవనాడు' దేవుని గురించి, దైవ సేవకులను గురించి ఏం రాసినా అవన్నీ యథార్థలే అన్న పాఠకుల నమ్మకాన్ని మేమేనాడూ కోల్పోము. 'క్రైస్తవనాడు' ఉన్నదున్నట్లు వ్రాస్తుంది. అందు తన మన తేడాలుండవు. బైబిలుకు భిన్నంగా ఎవరు బోధించినా, వారెంతటి వారైనా 'క్రైస్తవనాడు' వెరువదు. నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తుంది.

'పరవస్తు'ను గురించి మేం విన్నది ఎంత వరకు నిజమాయని తెలుసుకొనేందుకు ప్రయత్నించాం. ఆయన సాక్ష్యం ఉన్న పుస్తకాన్ని చదివాం. రెండు రకాల పుస్తకాలవి. ఒకదాంట్లో ఒకలా, మరోదాంట్లో ఇంకోలా ఆయన సాక్ష్యాన్ని కొన్ని సందర్భాల్లో రాసారు. అది అబద్దమని ఎవరికైనా సుళువుగానే తెల్సిపోతుంది. ఎవర్నైనా నీ పుట్టినరోజు ఎప్పుడంటే తప్పు చెప్పకపోవుట వింటుంటాం. ఎప్పుడడిగినా, ఎన్నాళ్లైన తర్వాత అడిగినా అది మార్చి చెప్పరు. అందుక్కారణం? అది 'నిజం' కాబట్టి. ఈయన రాసిన పుస్తకంలో సంవత్సరాలే మారిపోయాయి. కావాలంటే ఆ పుస్తకాలను పరీక్షించండి. అంతెందుకు దాని ముఖచిత్రాలే మార్పుకు లోనైనాయి. ఒకదాంట్లో 'పిలక' ఉన్న బ్రాహ్మణ బాలునిగా, మరోదాంట్లో సాధారణంగా ఉన్న బాలునిగా ఆ ముఖచిత్రా లున్నాయి. అందుక్కారణం? ఆయనపై హైందవులు వేసిన కేసులని ఆయన చెప్తారని కొందరు విశ్వాసులు అంటారు. 'క్రైస్తవనాడు' ఆయన సాక్ష్యంలో చెప్పిన ప్రాంతాలకు వెళ్లింది.

అసలు ఆయన 'పిలక' కలిగున్న బ్రాహ్మణునిగా ఎప్పుడైనా జీవించారా అంటే ఆయనెప్పుడూ అలా జీవించలేదనే ఆ ప్రాంతీయులు చెప్పారు. అంతెందుకు ఆయన పూజలు చేసానన్న గుడిలో ఇప్పుడు పూజలు చేస్తున్న ఆయన బంధువులే ఆ ప్రాంతీయులు చెప్పిన దానితో ఏకీభవించారు. పరవస్తు తండ్రి





పరవస్తుకి యేసు కన్పడ్డారని చెప్పుకుంటున్న గుడి ఇదా? లేక ఇంకేదైనా ఉందంటారా? ఆయన చెప్పుకున్నట్లు జలంత్ర నారాయణ పురంలో ఉన్న గుడి ఇదే!

ఒడిశా రాష్ట్రంలోనున్న 'ఖుర్ధా రోడ్' అనే ఊరులో ఉద్యోగం చేసేవారని 'ఖుర్ధా రోడ్' ప్రాంతీయులు చెబుతున్నారు. ఉద్యోగ విరమణాంతరం ఈ ఊరొచ్చి కొన్నాళ్లు ఇక్కడున్నారని తెలిసింది. ఆ కొన్నాళ్లలోనే వంతులవారిగా వారి కుటుంబీకులు ఆ గుడిలో పూజలు చేసారని చెబుతున్నారు. వీరు చేసింది చాలా తక్కువ.

సాక్ష్యం పుస్తకంలోనున్నట్లు ఈయన చెప్పిన సంవత్సరాల్లో అక్కడ సిమెంట్‌తో గాని రాతితో గాని కట్టిన గుడే లేదు. ఇక 'గర్భగుడి'కి తావెక్కడ? అందు యేసు కన్పడేందుకు అవకాశమెక్కడ! ఆనాడు అది తాటాకులతో ఓ పాకలా ఉండేదని అక్కడి వారు చెప్పారు. క్రీ.శ.1988లో అది సిమెంటుతో చిన్న గుడిలా నిర్మాణమైందని దానిపై ఉన్న అక్షరాలే సాక్ష్యమిస్తున్నాయి. అందుకు సంబంధించిన చిత్రం ఇక్కడిచ్చాం. ఆ ప్రాంతం మేము వెళ్లేటప్పటికి వర్షం వల్ల ఆ ప్రాంతం బురదమయమైంది. సరైన రోడ్డేలేదు. బురదవల్ల ఉన్న రోడ్డూ మూసుకుపోయింది. 'పరవస్తు'ని కట్టివేయడం, గర్భగుడిలో బంధించడం అంతా ఈయన సృష్టే. ఆ గర్భగుడిలో ఈయనకు క్రీస్తు కనబడ్డాడనుట మోసకరమైందని బైబిల్లో పట్టున్న వారెందరో చెబుతున్నారు.

మొదట 'పరవస్తు' ఏం పని చేసేవారు? ఆయన తండ్రి ఏం చేసేవారు? ఈయన ఎలా క్రైస్తవునిగా అవతార మెత్తారు? అందుకు ప్రోద్భలం ఎవరిది? ఈయన ఎక్కడెక్కడ తిరిగారు? తదితర అనేక విషయాలు మరోసారి ఇస్తాం. చదవండి.. బైబిలునే నమ్మండి. దొంగసాక్ష్యాలు చెప్పుకొనే వారిని నిలదీయాలి. ఇంతకూ యేసు నాకు మీరు సాక్షులుగా ఉండమని మనకు చెప్పారా? లేక రకరకాల అబద్దాలతో మీ గురించి మీరే సాక్ష్యాలు చెప్పుకోండన్నారా? ఆలోచించాలి. అసలింతకూ సాక్ష్యంలేని క్రైస్తవులుంటారా? ఉండరుగాక ఉండరు. క్రైస్తవులైన ప్రతివారికి ప్రభువు కృపచే ఓ సాక్ష్యముండక మానదు. ఎవరిని గురించి



వారే 'ఇష్టాను సారంగా' సాక్ష్యాలు చెప్పుకుంటూ తమదో గొప్ప సాక్ష్యమంటూ ఊరూరా తిరిగే వారెందరో తర్వాతి కాలంలో చెడిపోవుట చూస్తున్నాం. ఒకప్పుడు వారివి గొప్ప సాక్ష్యాలుగా అమాయకులకు కన్పడవచ్చు గాని రానురాను అవి వారికి శాపాల్నే తెస్తాయి. అందుక్కారణం.. పై దేవుని మాటే అంటున్నారు బైబిల్లో పట్టున్నవారు.

మనలో అందరూ క్రీస్తుకు సాక్షులుగా ఉండాలి. క్రీస్తును ప్రకటించువారిగానే జీవించాలి. మనల్ని మనం ప్రకటించుకొనే సాక్ష్యాలు నాశన హేతువులు. అయితే మన గురించి చెప్పుకోరాదా అంటే అందుకు అవకాశం దేవుడే ఇస్తారు. ఆయన గురించి మనం చెబితే మన గురించి చెప్పుకునే సందర్భాన్ని ఆయనే కలుగజేస్తారు. తద్వారా ఆయనకు ఘనతా మహిమ, మనకు గౌరవం కలుగుతుంది. అందుకు పౌలు జీవితమే సాక్ష్యం. అవసరాన్ని బట్టే ఆయన తన గురించి ఆయా చోట్ల బయల్పరచినట్లు బైబిల్లో చదువగలం. అన్ని 'సందర్భాల్లోను' తన గురించే పౌలు చెప్పుకోలేదన్నది గమనార్హం. అలాగే అపోస్తలులు అంతటి వారే వారిని గురించి వారు ఎక్కడా చెప్పుకున్నట్లు లేదు. మరి, ఈ జాడ్యం క్రైస్తవంలోకి ఎలా వచ్చింది? అది సాతాను తంత్రమే అంటున్నారు బైబిల్లో పట్టున్నవారు.

మరిన్ని విషయాలు రాబోయే
'క్రైస్తవనాడు'ల్లో..... - బ్రదర్ వైకెయార్



**MR. JOSHUA GOOTAM & FAMILY**

Director, Church of Christ, Kakinada, E.G.Dist.

"It gives me great pleasure to note 'Christavanaadu' is entering into its 7th year of publication. It is one of the best among christian publications. It gives good coverage of news and views always striving to preserve and defend the truth of God. Its reporting of news around the christian community is without fear or favour and is unbiased.The articles that flow from the pen of its Editor Bro. Y. Kanaka Raju and his son Ravi Raju are thought provoking and inspiring.

I wish 'Christavanaadu' a great success and fruitful years of service to the Telugu christian community and its readership for many many years to come. I invoke God's blessings upon this powerful publication".



**బిషప్ కె.ఆర్. సింగ్**

నేర్పుమయా నజరేయా టి.వి. మినిస్ట్రీస్

కొత్తపరదేశిపాలెం, విశాఖ.

7వ, సంవత్సరంలో ప్రవేశించిన

'క్రైస్తవనాడు' పేపరుకు

అభినందనలు, ఆశీస్సులు.



**బిషప్ ఎం. మోహనరావు**

డైరెక్టర్ - సి.సి.సి.యం.,

విశాఖపట్నం.

7వ, సంవత్సరంలో ప్రవేశించిన

'క్రైస్తవనాడు' పేపరుకు

హృదయపూర్వక శుభాకాంక్షలు



**Er. డి. రాజారావు**

విశాఖపట్నం.

7వ, సంవత్సరంలో ప్రవేశించిన

'క్రైస్తవనాడు' పేపరుకు

శుభాకాంక్షలు





## అభినందనలు!

యేసుక్రీస్తు ప్రేమను, ఔన్నత్యాన్ని లోకానికి కనబర్చుటలో ఓనాడు నాకు సామాన్యునిగా తెలిసిన కనకరాజు నేడు 'క్రైస్తవనాడు' ఎడిటర్‌గా మారి సేవ జరిగించుట ప్రభుని ఆశీర్వాదమే. 'క్రైస్తవనాడు' 6 వసంతాలు దాటి 7వ, వసంతాన ప్రవేశించిందంటే అది ప్రభుని సంకల్పమే. ఈ సందర్భంలో 'క్రైస్తవనాడు' ఫ్యామిలీకి అభినందనలు తెలుపుతున్నాం.

గాదె రోశిరెడ్డి B.Sc., DMM, MBA, LLB, P.G. (DHR) ఎక్స్ సర్పంచ్, పి.యం.పాలెం. విశాఖ

శ్రీమతి భాగ్యలక్ష్మి రోశిరెడ్డి

నాడు సేవలో అపోస్తలులు... నడిచే దేవాలయాలు!


నేడు సేవలో అనేకులు నశించే దెయ్యాలు!!

---

బైబిలు ద్వారా క్రీస్తునెరిగేందుకు సమయమే ఉండదు. విదేశీయులను వెతికేందుకు, భ్రమపరచి దోచుకొనేందుకు మాత్రం సమయముంటుంది. - వైకెయార్

రాష్ట్ర వ్యాప్తంగా 'క్రైస్తవనాడు'ను అభిమానించి ఆదరించే వారు దినదినం పెరిగిపోతున్నారు. అందు ఘనంగా విశ్వాసులచే కొనియాడబడే బోధకులు అనేకమంది ఉన్నారు. మరింత విస్తరించులాగున, దేవుడు బైబిలు ద్వారా లోకానికి వెల్లడిచేసిన సత్యాన్ని ఉన్నదున్నట్లు చెప్పే జ్ఞానాన్ని దేవుడు మరింత దయచేయాలని పాఠకులందరూ మీ మీ కుటుంబ ప్రార్థనల్లో 'క్రైస్తవనాడు'ను గూర్చి గుర్తుంచుకో మనవి - ఎడిటర్







**లోకోక్తులు :** ➤ అసహనం, బద్ధకం ఈ రెండు ముఖ్యమైన పాపాలు. వీటినుండే మిగతావి ఉద్భవిస్తాయి. - ఫ్రాంజ్ కాఫ్కా

➤ మంచి లక్షణాలుగల వ్యక్తులతో కలసి ఉంటే నీ పలుకుబడికి ఎప్పుడు ముప్పురాదు. - బూకరేటి














Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20